# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net http://www.TeluguJyothi.com May – June 2012




**New TFAS Trustees (L to R): Sitting: Kanaka, Manju, Bindu; Standing: Vasant, Suresh, Satya, Manohar, Srinivasarao, Ramesh** **(See page 3 for full names and titles)**



**TFAS honored movie actor Tanikella Bharani.**
**From L to R: Bindu, Usha, Manju, Ujwala-singer, Bharani, Veenapani-movie director, Girija**

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome    Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM
LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH
AGE GROUPS : 8 YEARS & ABOVE

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

**సంపుటి**: 29 **సంచిక:** 3

**మే – జూన్ 2012**

**Board of Trustees**
**April 2012 – March 2014**

**President**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
president@tfas.net

**Vice-President**
***N. Manohar Rao***
5804 Schindler Dr. South
Monmouth Jct. NJ 08852
(732) 208-4389
vicepresident@tfas.net

**Secretary**
***Srinivasarao Gandi***
208 Margaret Ct.
South Plainfield, NJ 07080
(732) 221-8017
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Bindu Madiraju***
(732) 609-1836
events@tfas.net

**Youth Services**
***Kanaka Tatikola***
(908) 720-5050
youth@tfas.net

**Membership Services**
***Vasant Naidu Tanna***
(732) 319-8155
membership@tfas.net

**IT Services**
***Satya Nemana***
(732) 762-7104
info@tfas.net

**Community Affairs**
***Ramesh Chandra***
(732) 900-2109
community@tfas.net

**Advisors**
***Dr. Satyaveni Rao***
***Mr. Damodar Gedala***
***Dr. Murty Bhavaraju***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**

**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com
**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.
**Kanaka Tatikola** and **Manohar Rao** representing TFAS Board of Trustees.

## మామాట

తెలుగు కళా సమితి నూతన కార్య వర్గం కొలువు తీరింది. క్షేత్ర స్థాయి లో విశేష అనుభవం వున్న శ్రీమతి మంజు భార్గవ గారి మార్గదర్శనం లో మన సంస్థ కొత్త చిగుళ్ళు తొడుగుతుందని ఆశించవచ్చు. నూతన కార్యవర్గ దిశానిర్దేశనం చేస్తూ , కొత్త ఆలోచనలను, కార్యక్రమ్మల్ని మన ముందుంచిన అధ్యక్షురాలి పలుకులు ఈ సంచిక ఐదో పేజీలో చూడవచ్చు. అల్లాగే నూతన కార్యవర్గ, ఉగాది వేడుకల చిత్రాల్ని ముఖపత్రం పైనే గాక వెబ్ సైట్ లో కూడా చూడండి. ఈ రోజుల్లో ఏ పత్రిక చూసినా ప్రపంచ ఆర్ధిక మాంద్యం గురించిన చర్చలే. అమెరికాలో ప్రజల మధ్య ఆర్ధిక వ్యత్యాసాలు, దేశ ప్రస్తుత ఆర్ధిక పరిస్తితి గురించి మనకి సుపరిచితులు, ప్రముఖ ఆర్ధిక శాస్త్ర నిపుణులు అయిన ఆచార్య రామనాథం గారి వ్యాసం ఈ నెల మెరుపుల్లో చదవచ్చు. అల్లాగే వేద కాలం నుంచి ఈ నాటి వరకు న్యాయాన్యాయ విచక్ష ణ లో భారత జాతి ప్రస్థానాన్ని వివరించే పరిశోధక వ్యాసం, డాక్టర్ గవరసాన సత్య నారాయణ గారి రచన , పుట్టిన రోజు విశిష్టత , ఆ రోజు మనం చేయ వలసిన, చేయ కూడని పనులని గురించి, భారతీయ శిష్టాచారాల ప్రస్థావన డాక్టర్ యేలూరిపాటి ఆంజనేయ శర్మ గారి వ్యాసం "ఓ పుట్టిన రోజు", మన సంపాదక వర్గ సభ్యురాలు, "అమెరికా ఇల్లాలి ముచ్చట్లు" రచయిత్రి శ్రీమతి శ్యామల దశిక గారికి ఇండియాలో జరిగిన సన్మాన విశేషాల ముచ్చట్లు, మన దేశంలో అమెరికా రచయత(త్రు)ల పైన వున్న అభిమానం, ఆమె స్వీయ రచన "ఆశించని అవకాశం" లో చదవచ్చు. ఇంకా ఎన్నో కథలు, కవితలతో ఈనెల తెలుగు జ్యోతి మిమ్మల్ని అలరిస్తుందనటంలో సందేహం లేదు. ఇవన్నీ మీరు తెలుగు రూపంలో కూడా చదవచ్చు. మీరు తెలుగు జ్యోతిని ఈమెయిల్ ల్లో పిడి ఎఫ్ రూపం లోనో, వెబ్ సైట్ లింకు గానో పొందదలిస్తే తెలుగు జ్యోతి సంపాదకులకి ఒక ఈమెయిలు కొట్టండి. మీరు తెలుగు జ్యోతిని ఇంటర్నెట్ లో చదవడం ద్వారా , ఈ లింకుని ఇతరులతో పంచుకోవడం ద్వారా మీరు తెలుగు జ్యోతి కి గొప్ప వుపకారం చేసినవాళ్ళవుతారు. ఈ సంచిక మీద , రచనల మీద మీ అభిప్రాయాల్ని , వీలయితే మీ స్వంత రచనల్ని మాకు పంపిస్తారని ఆశిస్తూ

భవదీయుడు దివాకర్ పేరి.


## విషయసూచిక

| | |
|---|---|
| మామాట | 3 |
| From TFAS – President Manju Bhargava | 5 |
| Ugadi – TFAS News | 6 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాథం | 8 |
| అనుబంధాలే ఆలంబన-అపరాజితా శ్రీనివాస్ భమిడిపాటి | 11 |
| కాగితం చూసి... గుళ్ళపల్లి అనుపమ | 13 |
| ఇ-చదువుడు - నిడదవోలు మాలతి | 17 |
| నవ ఉగాది గీతం - ఝాన్సీ యలమంచి | 20 |
| న్యాయం, అన్యాయం - డా. గవరసాన సత్యనారాయణ | 21 |
| విధి లిఖితం - కామేశ్వరీ భమిడిపాటి | 26 |
| రెక్కలు తెగిన పక్షి స్త్రీ - దూపాటి శేషుకుమారాచార్యులు | 26 |
| ఆశించని అవకాశం - శ్యామలాదేవి దశిక | 27 |
| పిత్రు దేవోభవ ... రమాకాంతరావు చాకలకొండ | 34 |
| ఓ పుట్టిన రోజు - యేలూరిపాటి ఆంజనేయ శర్మ | 36 |
| ప్రవాసాంధ్ర స్త్రీలసాహిత్యము-స్త్రీల రచనలు శ్యామల కల్లూరి | 37 |

**Cover: తె.క.స. నూతన కార్య వర్గము**

**Honoring movie actor Tanikella Bharani**

The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
**(908) 231-1999**

515 Church Street, Bound Brook, NJ
**(732) 356-0420**

203 Towne Center Dr., Hillsborough, NJ
**(908) 359-1639**

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
**(732) 339-8810**



తెలుగు కళా సమితి సభ్యులకు మరియు శ్రేయోభిలాషులకు నా నమః సుమాంజలులు.

I, Manju Bhargava along with the newly elected board of trustees thank all the well-wishers and supporters of TFAS for entrusting us with the task of leading this 27-year-old organization for the next two years.

I have been an active TFAS Life Member for last 16 years. Before that, I participated in various dramas and plays at TFAS events. I have grown to love the organization and it has become my second home. In the recent past, I have served TFAS as IT Chair, Annual Events Chair, and Secretary during various terms. Given this experience and my vision, I believe I can help TFAS continue to evolve and serve our community. My goal is to make TFAS even stronger financially as well as shift the focus of the organization. I want to promote community service initiatives as well as programs geared towards our elderly members, while also promoting our core values to the next generation.

As a team, we are working on coming up with strategies to make TFAS membership into an attractive package with new, added benefits for new and existing members. One of the benefits planned is the introduction of a membership card for TFAS Life Members. This card would entitle members to discounts at local area businesses. This idea took shape in the previous committee and we would like to bring it to fruition.

We are also working on creating various sub-committees to encourage the Telugu community to be more involved in TFAS activities and create future TFAS leaders. Some possible sub-committees include IT, Cultural Activities and Membership among others. The specialization and synergy of these committees will make TFAS a stronger organization. Another team goal is to bring quality literary programs to the main stage.

The previous executive committee proposed an adhoc bylaws committee; we are in the process of finalizing this proposal. This committee will be an independent panel of members that will review the current by-laws, identify gaps, and recommend amendments to the board of trustees. The names of these members will be posted on our website and next Telugu Jyothi.

Our next program is the TFAS Vana Bhojanalu (picnic) on August 5, 2012 at Johnson Park, Piscataway NJ. We are working on making this a fun filled event for all, with activities such as cricket, face painting, and mehindi. The Picnic will also include a community service program for our youth. Please check our website www.tfas.net for details.

I need your support and goodwill to continue on this path for the next two years. I look forward to any suggestions or ideas you may have. Thank your continued patronage of TFAS.

**Sincerely,**
**Manju Bhargava - TFAS President**

### *TFAS Conducts Annual Ugadi Celebrations in a Grand Way along with release of Midhunam Audio Release.*

New Brunswick, NJ: New Jersey based Telugu Kala Samithi, known as TFAS, conducted its annual 2012 Ugadi Utsavalu on April 7th at the East Brunswick Middle School in a fun-filled and grand manner attended by over 1,000 people. Under bright sunny blue sky, the event started at 3:45 PM with “Ishta Goshti” with the renowned literary and movie celebrity Sri Tanikella Bharani Garu, which was co-sponsored by NATS. Over 300 people attended the “Ishta Goshti” as an interactive session with local literary lovers and audience. Local singing and dance schools displayed their amazing young talent that included both classical and semi-classical. A sumptuous dinner was catered by local restaurant “I-Spice” and the TFAS trustees prepared and served the traditional Ugadi Pachaddi. Following the dinner, the prime program started with the singing by playback signer and music director Sri ParthaSarathy Garu and singer and teacher Smt. Mani Sastry Garu. They were accompanied by local and upcoming singer Ujwala.

Audio for the upcoming movie “Midhunam”, directed by Sri Tanikella Bharani Garu, was released by the TFAS Past President Sri Damu

Gedala along with TFAS and other National dignitaries from NATS, ATA, TANA, NATA and VT Seva. Local dance teachers choreographed three of the songs from the CD that was just released and showcased the talent of our teachers and the kids. Bharani Garu said, “I was amazed by the visual display of the songs and brought tears to my eyes to see how well they were not only choreographed but also performed”. He expressed his gratitude and hoped that the movie itself will be a visual feast and the subject will be very touching to the NRIs. A skit called “Narikestanroi”, written and directed by Sri Bharani garu was performed by the local members along with him. The skit was based on the Ugadi pachadi and the shadruchulu and was enjoyed by everyone in the audience, which was prepared and practiced within two days. Bharani garu was felicitated by local dignitaries with sanmanapathrum from TFAS (written by Sudhaker Uppala). Assemblyman Upendra Chivukula read-out a Proclamation from the New Jersey State Assembly recognizing the talent of Sri Bharani Garu for acting in over 500 movies as well as for his Telugu literary work.

Speaking at the event, the outgoing President Anand Paluri said, “The organization is on strong ground and is sound financially. TFAS sets the bar for quality of the programs and it is a result of several key members of the committee as well as those non committee members who help us for every event”. He gave an overview of the organizations activities over the past one year and expressed his disappointment that TFAS still does not have a physical home. He expressed his optimism that under the able leadership of President-Elect Smt. Manju Bhargava, the organization will continue to grow and prosper. The President-Elect expressed her gratitude for giving her the opportunity to serve the community through TFAS and is looking forward to a successful tenure by working together. The outgoing President thanked the current trustees for their hard work as well their spouses for accommodating TFAS into their families. Then the new trustees were sworn-in by Sri Bandaru Rajarao Garu.

The event continued with excellent singing by Parthu Garu, Mani Sastry Garu and Ujwala late into the night. Local youngsters danced to the melodies. The three signers were recognized and honored by TFAS. Telugu actress and heroine of the movie Bunny, Gowri Munzal, participated in the event despite of being under the weather. Smt. Manju Bhargava gave her final vote of thanks as the current Secretary and thanked all the sponsors like the national organizations, TV 5, TV Asia, Dish Network, NY Life and many others for their continued support as well as the artists from India and local performers. Overall, it was another successful program conducted by the organization.

| **TFAS Ugadi Accounts - 2012** | |
|---|---|
| Donations / Ticket Sales | $19,462 |
| Total Donations | **$19,462** |
| Event expenses | |
| Artist Airfare, payments | $5,669 |
| School Rental | $6,000 |
| Food | $5,333 |
| Other Exp | $1,683 |
| Total Expenses | **$18,685** |
| ***Net Surplus*** | ***$777*** |
| *Pledges to be collected* | *$2,360* |
| *Expected Surplus from event* | *$3,137* |
| **Special Thanks to Sponsors:** | |
| NATA | $1,500 |
| NATS | $1,116 |
| Lakshmi Nandiwada | $1,000 |
| Yugandhara Vallabhaneni | $1,000 |
| Gravity Media ( Dish Network) | $1,000 |
| Sattyveni Rao | $500 |
| Anand Paluri | $300 |
| Rao Gedala | $250 |
| Murty Bhavaraju | $250 |
| Rayapudi Family | $250 |
| RohiniKumar | $250 |
| Jaynarayana Kureti | $250 |
| Ramesh Chandra | $200 |

# ANAND & RAO TEAM

**Ready to serve your real estate needs !!!**

## Middlesex, Mercer, Somerset, Burlington, Monmouth & Ocean Counties

***NEW CONSTRUCTION!! SINGLE FAMILY HOMES FROM MID 300'S!!***

***ALSO 55+ NEW TOWN HOMES FROM HIGH 200'S***

**Selling:** **Call us for free market analysis of your home and our listing incentive!!! Take advantage of the spring home selling market and We'll get your Home SOLD!!! *FOR TOP DOLLAR $***

**Buying:** **We will do everything in our power to find you your dream home. If you want to sell your existing home and buy another home, we will guide you all the way. We are Top Rental Agents as well.**

Govind Anand
Nacharaju "Rao"
Sales Associates

**ERA Properties Unlimited**
301 North Harrison Street, Suite 31
Princeton, NJ 08540
Tel # 609-921-2200 (Off)
609-915-9441 (Direct George)
govindanand@hotmail.com
732-208-4389 (Direct Rao)
raobombay@gmail.com



## *Don't Delay Call Govind or Rao Today*

*" Our goal is to establish life long relationship with clients and their families"*

**EXPERIENCE, KNOWLEDGE & RESULTS OF 30 YEARS**
100'S OF HOMES LISTED AND SOLD IN MIDDLESEX, MERCER, SOMERSET, MONMOUTH, OCEAN & BURLINGTON COUNTIES

## మెఱపులు: అమెరికాలో ఆర్థికవ్యత్యాసములు

- వేమూరి వేంకటరామనాథం

ఈ వ్యాసానికి ఉపోద్ఘాతంగా కొన్ని అంశాలు నివేదిస్తాను. ఇది అమెరికాను గుఱించి. నా మెఱపులు సాధారణంగా ఈ దేశానికి సంబంధించినవి కాదు గదా.

రెండు: దీని ప్రధానకోణం ఆర్థిక విషయాలు; అందున ఈ దేశానికి సంబంధించిన ప్రభుత్వపు పన్నులను గుఱించి ఈ చర్చ నడుస్తుంది.

మూడు: తప్పనిసరిగా చాల సందర్భాలలో అంకెలు ప్రవేశపెట్టవలసి యుంటుంది. వాటి నుండి తెలిసికొన వలసిన అంశాలు విశదంగా మనకు గ్రాహ్యం అవుతాయి.

నాలుగు: చాల మంది తలంపు అమెరికా అతి భాగ్యవంతమైన దేశమని, అందరు ధనతరంగాలలో ఈదుతూ ఉంటారని; ఇది ఎంత వఱకు నిజము, ఎందరు దేశీయులు అలాంటి సౌభాగ్య – అదృష్టానికి నోచుకున్నారు, అన్న విషయాలు గమనీయ మైన అంశాలు, ఈ వ్యాసంలో ఈ కోణానికి ప్రధానస్థానం ఉంటుంది.

సూక్ష్మంగా, ఈ వ్యాసం అమెరికాలోని ఆదాయ పరిస్థితులు, వర్ణాల మీద వాటి బరువు – ఈ విషయాలకు సంబంధించినది. ఆదాయం మీద కాక – అనగా ప్రత్యక్ష మైన పన్నులు కాక – ఆర్థిక చట్టంలో ఉన్న మిగత పన్నులను గూర్చి యీ వ్యాసంలో చర్చ ఉండదు.

ఈ వ్యాసచర్చ అనేక విధాలుగా ఆరంభించ వచ్చును. ప్రధానంగా దేశంలోని వివిధ–ఆదాయవర్గాలు ఎలా ఆదాయము పన్నులు కట్టుతున్నారో తెలిసికొనటం ఈ వ్యాసానికి అవసరం. తక్కువ ఆదాయాలు గలవారు తక్కువ పన్ను చొప్పున, ఎక్కువ ఆదాయాలు లభించిన వారు ఎక్కువ నిష్పత్తి లోను, ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించటం సమంజసమని జనసామాన్యం యొక్క ఉద్దేశ్యం గదా. ఈ పన్ను అంచెల విధానం చాల దేశాలలో ఎన్నో ఏండ్లు గా అంగీకరించబడుతూ వచ్చింది. అయితే క్రమంగా దాని స్వరూపం ఎలా వికటం అవుతున్నదో గమనించాలి. ఇటీవలి ఒక ప్రఖ్యాత ధనవంతుడు వారెన్. ఇ. బుఫెట్ చేసిన విమర్శ యొకటి యీ సందర్భంలో అతి – భావ యుతంగాను, ఉపయోగకరం గాను ఉంటుంది: ఆ బిలియనేర్ – బిల్ గేట్స్ తరువాతి ధనవంతుడు – అన్నాడు:

"అమెరికన్ పన్నుల విధానంలో తన వంటి అతి ధనవంతులు తమ సెక్రటరీల కన్న తక్కువ శాతంలో ఆదాయం పన్నులు కట్టే అవకాశం ఉన్నది" అని. ఫెడరల్ పన్నులను గుఱించి ఆయన చేసిన విమర్శ యిది. క్రిందటి సంవత్సరం ఆయన ఫెడరల్ ఇన్ కం, పేరోల్ పన్నుల క్రింద తన ఆదాయం లో 17.4 శాతం మాత్రం కట్టాడు; తన యొద్ద పని చేసే కార్యదర్శి, మిగత ఉద్యోగులు సుమారు 36 శాతం కట్టారుట (న్యూయార్కు టైమ్స్, సెప్టెంబరు 21, 2011, పుట B2).

బుఫెట్ చేసిన విమర్శా వాక్యానికి బలం చేకూర్చే ఒక ప్రభుత్వ సాంఖ్యా విశేషం గమనించుదాం. 2009 లో ఒక మిలియన్ డాలర్లకు మించిన (సరిదిద్దిన) మొత్తము ఆదాయం గల వారు 238,000 మంది. అందులో నాలగవ వంతు 15శాతం కన్నతక్కువగా ఆదాయము పన్ను కట్టారట. 1,470 మంది అసలు ఫెడరల్ ఆదాయపు పన్ను కట్టనే కట్టలేదట! (ఎగగొట్టటం కాదు చట్ట సమ్మతంగా అక్కఱలేకపోయింది) (న్యూయార్కు టైమ్స్, అదే పుట). పైగా ఎక్కువ ఆదాయంగల వారిమీద పన్నులు కాలక్రమాన తగ్గుతూ వచ్చాయి. పై పత్రికలోనే ఇలా ఉంది: పన్నులు కట్టే వారిలో పై 400 మందికి ఫెడరల్ ఇన్ కంటాక్సు – అన్ని "మినహాయింపులు" అయిన తర్వాత – 1993నుండి 2008కి 29శాతము నుండి 18 శాతానికి క్రుంగింది! ఆ 400 మంది సగటు –దిద్దబడిన – ఆదాయం 270 మిలియను డాలర్లు. ఈ అంకెలతో పోల్చి చూడండి: 50-75,00 డాలర్ల ఆదాయం గలవారు 15శాతం పన్ను కట్టారని కాంగ్రెసు బడ్జెటు ఆఫీసు వారు అన్నారు. (అదే పేపరులో, అదే పుటలో).

మనం గమనించ వలసిన మరొక ఆదాయవిషయం ఉన్నది. అతి స్వల్ప ఆదాయాలు గల వారిని గురించి. సెన్సస్

బ్యూరో వారి లెక్కల ప్రకారం, పేదరికం గీతకు క్రిందగా అంచనాలు ప్రచురించటం మొదలయిన నుండి- సుమారు 52సంవత్సరాలలో – ఇది దారుణతమమైన సంఖ్య. ఈ సంఖ్య జనాభాలో సుమారు 15.1శాతం అని అంచనా వేయబడింది. (పేదరికం ఇలా నిర్వచించబడింది: నలుగురు గల కుటుంబం 22,314 డాలర్లకు తక్కువ ఆదాయం గల్గినప్పుడు.) ఈ సంఖ్యయే విచారకరంగా ఉండగా, ప్రస్తుత ఆర్థికమాంద్యం మూలంగా మరొక 10మిలియన్లు ఆ గుంపులో చేరగలరని బ్రూకింగ్సు ఇన్ స్టిట్యూట్ వారు అంచనా వేస్తున్నారు.

ఈ ఆదాయపు ఉపద్రవానికి ముఖ్యమైన కారణం ఆర్థిక మాంద్యం, దాని వలన సంభవించిన ఉద్యోగరాహిత్యం. 2010లో 48మిలియన్లు (18-64 వయస్సు గలవారు) ఏడాది లో ఒక్క వారమైనా ఉద్యోగానికి నోచుకోలేదని లెక్కలు తెల్పుతున్నాయి. ఉద్యోగం లేక, బీదతనంలో చిక్కుకున్న వారి ఆర్థిక పరిస్థితి, సాంఘిక వ్యాసంగం గురించి ప్రత్యేకంగా వ్రాయ నక్కర లేదనుకుంటాను. ఈ సందర్భంలోని ఒక అంశం ఏమంటే, చిన్న పిల్లల అవస్థ. పిల్లలలో 22 శాతం పేదరికం గీతకు క్రిందుగా బ్రదుకుతున్నారు. వారి ప్రస్తుత అవస్థ తో పాటు, వారి పెరుగుదల మీద దాని పోటు వారి భావిజీవిత సరణి కెంత విపత్కారణమో ఆలోచించండి.

మరొక విషయం. ఉద్యోగ వేతనాలు లేక, ఆర్థిక మాంద్యం పాటు వలన, ఎందఱో తమ బంధువులు (లేక మిత్రుల) ఇళ్ళలో ఉండటం తటస్థి స్తున్నది. ఎవరికి వారు – వీలయినంత త్వరగా – వేరే ఉండటం అలవాటు అయిన ఇక్కడి సాంఘిక పరిస్థితిలో ఇది ఎంత కష్టదాయకమో – ఇపుడు, ముందు – ఆలోచించండి.

ప్రస్తుతం సంభవిస్తున్న ఆదాయక్షీణతలో కొన్ని ప్రత్యేక దౌర్భాగ్యాలు తటస్థి స్తున్నాయి. దీని వలని యిబ్బందులు అన్ని వర్గాలవారికి ఒకే రకంగా లేవు. తెల్లవారిలో 13శాతం గృహస్థులు బీదరికం గీతకు క్రిందికి జరిగితే, హిస్పానిక్ కుటుంబాల శాతం – అలాంటి బాధకు లోనైనవి - 22.6శాతం. నల్లవారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మరింత తక్కువగా బ్రతుకుతున్న ప్రజల సంఖ్య 46.2 మిలియన్లు. ఈ విధమైన ఉన్నదని అంకెలు తెలియజేస్తున్నాయి. వారిలో ఇలా కష్టాలకు గురియైనది - 27.4 శాతం. అంతేకాదు. భర్త లేక ఒంటరిగా బ్రదుకుతున్న వారిలో దాదాపు మూడవ వంతు కుటుంబాలు బీదతనంగీతకు క్రిందుగా నివసిస్తున్నారు. పిల్లల విషయం చూస్తే, 22 శాతం బీదతనంలో మ్రగ్గి యున్నారు.

ఈ నాటి అమెరికన్ ఆర్థిక పరిస్థితిని సూక్ష్మంగా వర్ణించవలెనంటే, 14మిలియన్లు నిరుద్యోగులుగా ఉన్నారు, 46 మిలియన్లు పేదరికంలో జీవనం గడుపుతున్నారు. ఎక్కువ మంది అమెరికన్లను ఈ దుస్థితిలోని కీడ్చిన ముఖ్య కారణం ప్రస్తుతం దేశాన్ని పీడిస్తున్న ఉద్యోగరాహిత్యం. అంచనల ప్రకారం సుమారు 48 మిలియన్లు - 18 – 64 వయస్సుల మధ్యవారు 2010లో ఒక్క వారం రోజులైనా ఉద్యోగానికి నోచుకోలేదు. ఈ సంఖ్య అంతకు ముందటి సంవత్సరం ( 2009) లో కన్న 3 మిలియన్లు ఎక్కువగా ఉంది.

ఈ బీదరికం అంకెలలో మరొక విపన్నమైనది చూడండి. సబ్ అర్బన్ (పట్టణములలో అంచు) ప్రదేశాలలోని పేదరికం 11.8శాతం అని అంచనా వేయబడుతున్నది. ఇది 1967 నుండి అత్యధికమైన అంకె. క్రిందటి సంవత్సరం ప్రభుత్వపు లెక్కల ప్రకారం ఉండే బీదరికం ఆదాయంలో సగానికి తక్కువగా ఉన్న వారి సంఖ్య (20.5 మిలియన్లకు) పెరిగింది. వీరు జనాభాలో 6.7శాతం అని లెక్క కట్టారు. మరొక్క అంకెతో ఈ ప్రకరణం చాలిస్తాను. పిల్ల పేదరికం – అనగా పేదరికం గీతకు క్రిందుగా బ్రదికేవారు – 22 శాతం. (2009లోని 20.7శాతం కన్న పెరిగింది.)

ఇప్పటికే ఈ వ్యాసం అంకెల మయం అయింది. ఇన్స్యూరెన్సు లేని వారి సంఖ్యలో పెరుగుదల మొదలయిన ఎన్నో సంబంధిత అంశాలను వదిలివేస్తున్నాను. ఈ అంకెలతో కుస్తీ ఆపేముందు మరొక్క విపులీకరణ – అంశం పేర్కొంటాను. గృహస్థు ఆదాయాలు (Household incomes) అన్ని ప్రాంతాలలోను తగ్గినవి కాని, ఒకే నిష్పత్తిలో కాదు. ఇంత పెద్ద అతివిశాలమైన దేశంలో – ఈ సాంఖ్య – అంశం ముఖ్యమైనదని

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**

Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

గమనించండి.  ఈ తగ్గుదల నార్తు ఈస్టులో తక్కువగా ఉంది: 2007నుండి 2010కి  3.1శాతం; సౌత్ లో 6.3శాతం; వెస్టులో 6.7శాతం; మిడ్ వెస్ట్ లో  8.4శాతం. ఇలాంటి ప్రాంతీయ వ్యత్యాసాల ప్రభావం రాజకీయాలలో ఎంతగానో ఉంటుంది. (విశాలదేశం అయిన ఇండియా లో కూడ ఇలాంటి సమస్య అతిదారుణంగా ఉన్నదని గమనించండి).

పైన చర్చించిన ఉద్యోగలభ్యత, బీదరికం నిష్పత్తితో పాటు మరొక ముఖ్యమైన ఆర్థిక పరిస్థితిని మనం గమనించ వలసియుంది. అమెరికాలో  ఇన్స్యూరెన్సు లేని వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. ఇది ఒక దురదృష్టం అని మనం గమనించాలి. ఇటీవల ఇన్స్యూరెన్సు లేని వారి సంఖ్య 900,000 గా ఎక్కువ అయిందని, ప్రస్తుతం మొత్తం మీద  49.9 మిలియనుల ప్రజలు  ఇన్స్యూరెన్సు లేని వారని లెక్క వేయబడుతున్నది. ఉద్యోగరీత్యా ఇన్స్యూరెన్సు ఉండవలసిన సాధారణ పరిస్థితి వెనుకబడుతున్నది, ఎందుకంటే ఉద్యోగాలే తక్కువ అయిపోతున్నాయి గదా. ప్రభుత్వం నుండి ఇన్స్యూరెన్సు గల వారి సంఖ్య తగ్గలేదు గాని, ఉద్యోగమిచ్చే ఇతర సంస్థల సందర్భంలో ఉద్యోగరీత్యా లభ్యమయ్యే ఇన్స్యూరెన్సు అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఈ దేశంలోని వైద్యవ్యయాల సంగతి తెలిసిన పాఠక లోకానికి ఈ పరిస్థితి యెంత కష్టదాయకమో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఈ అనాహ్లాదకరములైన పరిస్థితులను గురించి ఇంకా ఎన్నో వివరాలు ఉన్నాయి కాని, ఈ వ్యాసం ఇంతటితో పూర్తిచేస్తాను.

ఇక్కడ చర్చించిన ఇక్కట్లు ఈ నాడు అకస్మాత్తుగా ఏర్పడినవి కావు; కొన్ని యేండ్లుగా అవి పదను పొందుతూ, ప్రస్తుతం అతి నిశితంగా ప్రజ్వలించినాయి. దేశంలోని ఆర్థికపరిస్థితులు, అభివృద్ధి చిహ్నాలు తగ్గుమొగంలో ఉండబట్టి – ఒక్క అమెరికాలోనే కాదు, ఎన్నో యూరోపియన్ దేశాలలో కూడ ఈ సమస్యలు ఘాటుగా విజృంభించినాయి.ఈ గడ్డు సమస్యలను సూటిగా ఆర్థికకోణంలో ఎలా ఎదుర్కొనవలెనో ఈ వ్యాసంలో చర్చించటం లేదు. అవి ప్రస్తుత అమెరికన్ రాజకీయ పరిస్థితులలో ఎంతవరకు సాధ్యమో – అర్థశాస్త్రరీత్యా మీరే ఆలోచించండి

---

## అనుబంధాలే ఆలంబన

**అపరాజితా శ్రీనివాస్ భమిడిపాటి**

గాలిలో ఎగిరి వచ్చాం అందరం
అమెరికాలో జీవనం బహుసుందరం
ఉదయం బేగెల్, సీరియల్, పాన్కేక్ తో
ప్రారంభం
పిల్లల్ని స్కూళ్ళలో దింపడం
ఉద్యోగానికి కార్లో ప్రయాణం
శనాదివారాల్లో విందులూ వినోదాలూ.

వీకెండ్లో  ఇండియాకి ఫోన్
అమ్మా నాన్నల గొంతు వింటే
బాధతో కూడిన ఆనందం
ఆర్నెల్ల వీసాతో వస్తారు అమ్మా నాన్నా
వీకెండ్లలో వెళ్తాం నయాగరా, లాస్వేగాస్
క్షణాల్లా గడుస్తాయి రోజులు
వీడ్కోలు చెప్పే వేళ జారుతుంది కన్నీరు

హృదంతరాళం లోంచి ఉబికే ఆర్ద్ర జలం
ఆగని, తరగని మనసు పడే అవస్థ
అనుబంధాలూ ఆత్మీయతలు
మనుగడకు మూలం
అది తెలిపేదే అనుభవాల పూల హారం
మూలాల్ని మరువరాదని
చెపుతుంది మమకారం

---


**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors

475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400    Fax: (732) 937 6969    www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***



**Raja Kanukollu**
**Broker Associate**

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage.....**
**Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a ***FREE*** Market Analysis....just 20 minutes of your time!

Century 21
Real Estate for Your World

**John Anthony Agency**
**1815 Oak Tree Road**
**Edison, NJ 08820**

**Office: (732) 906-2300, x13**
**Cell: (732) 762-1076**
**rajaedison@hotmail.com**

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

ESTHETIC
DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

**Rajeev K. Upadya, DMD**
**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life... TO LAST A LIFETIME***

## కాగితం చూసి...

గుళ్ళపల్లి అనుపమ, ఫోర్ట్ వెయిన్, ఇండియానా

కొన్ని జ్ఞాపకాలు రాగానే మనలో మనం ముసిముసిగా నవ్వుకుంటాం. కొన్నిటికి మనసులో అలజడి కలుగుతుంది. కొన్ని గుర్తురాగానే, "ఛ...అలా ఎందుకు జరిగిందిరా బాబూ? నేను అలా చేయకుండా ఉంటే బాగుండేది" అనిపిస్తుంది. కొన్ని గుర్తొస్తే మన మీద మనకే చిరుకోపం వస్తుంది. కొన్నిటికైతే సిగ్గుతో తల దానంతట అదే దిగిపోతుంది. నాకు ఇవన్నీ కలిసి ఒకేసారి వచ్చేస్తాయి ఒక విషయం గుర్తొస్తే...... అప్పుడు ఎంత వర్ణనాతీతమైన ఫీలింగ్ వస్తుందంటే...ఒక టైం మెషిన్ దొరికితే, ఎంత డబ్బు ఖర్చు పెట్టైనా సరే టికెట్ కొనేసి, ఒక పదహారు సంవత్సరాలు గిర్రున వెనక్కి వెళ్ళిపోయి, ఒక బటన్ నొక్కేసి అంతా మార్చేయాలి అనిపిస్తుంది. కానీ ఇప్పటికిప్పుడు టైం మెషిన్ తయారు చేసేది ఎవరు? నాకు టికెట్ అమ్మేది ఎవరు?

ఇంతకీ విషయమేమిటంటే, నా చిన్నతనంలో మేము పెదపాడులో ఉండే రోజుల్లో మా నాన్నగారు దసరాలకి చింతలపూడి వెళ్లి వస్తూ ఉండేవారు. అక్కడ విశ్వనాథమఠం అనే ఒక ఆశ్రమంలో పండగ కార్యక్రమాల్లో భాగంగా ఉపన్యాసాలూ, ప్రదర్శనలూ ఏర్పాటు చేసేవారు. అందులో మా నాన్నగారి ఉపన్యాసం ప్రతిరోజూ ఉండేది. అలా ఒక ఏడాది మా నాన్నగారితో మేమందరం కూడా ఆశ్రమానికి వెళ్ళాము.

ఆ ఏడు దసరాకి మా నాన్నగారి గురువుగారు దోర్బల ప్రభాకరశర్మగారు కూడా వచ్చారు వక్తగా. ఆయన ఒక ప్రత్యేకమైన వ్యక్తి. సృజనాత్మకత, అంకితభావం సమపాళ్ళలో కలిపి ఒక రూపం ఇచ్చి దేవుడు ఆయన్ని సృష్టించాడు. ఆయనకి సంస్కృతభాష అంటే ఎంత ప్రేమ అంటే...ఆయన ఎవరితో అయినా సంస్కృతంలోనే సంభాషిస్తారు. కూరగాయలు అమ్మేవాడి నుండి, ఆయన శిష్యుల వరకు ఎవరితో అయినా సంస్కృతంలోనే మాట్లాడతారు. అవతలవాళ్లకి అర్థం కాదు అనే ప్రసక్తే లేదు. అంత సరళంగా, 'సంస్కృతం అంటే ఒక వింత బాష, ఒక కష్టమైన భాష' అనే భావనలు పోయి 'సంస్కృతం మన భాష' అనిపించేలా మాట్లాడతారు. ఎవరైనా ఫోన్ చేస్తే "హలో" అనటానికి బదులుగా " హరి: ఓం" అంటారు. సంస్కృతభాష గురించి, దేశభక్తి గురించి... ఎన్నో పాటలూ, పద్యాలూ రాసిన ఘనత ఆయనది.

చేసే అన్నిటిలోనూ ఇలా సృజనాత్మకతను చూపే ఆయనను ఆ ఏడాది చింతలపూడి ఆశ్రమంవారు ఉపన్యాసాలు ఇవ్వమని ఆహ్వానించారు. ఆయన అమ్మవారి వైభవం గురించి మామూలుగా ఉపన్యాసం ఇవ్వటం కాకుండా, ఒక నాటకంలాగా ప్రదర్శించాలని అనుకున్నారు. ఆశ్రమంలో ఆడుకుంటున్న నాలాంటి పిల్లల్ని ఒక నలుగురిని పిలిచి దేవతలుగా వేషాలు వేయమన్నారు. ఏది విన్నా, విన్న కాసేపటివరకు అత్యుత్సాహంతో గంతులేసే వయసు అప్పుడు నాది. సరేనన్నాను. మిగిలిన పిల్లలకి చెప్పాల్సిన డైలాగులు ఏమీ లేవు. నేను 'ముఖ్యమైన అమ్మవారి' పాత్ర పోషించాను. నా పాత్రకు శ్లోకాలు చదివే పని ఉంది. నా పక్కన మామూలుగా కూర్చుని ఉండే చిన్న చిన్న అమ్మవార్లు మిగిలిన వాళ్ళు. మా తమ్ముడికి కూడా 'ఇంద్రుడి' పాత్ర ఇచ్చారు.

ఒక చిన్న కాగితం మీద మా తమ్ముడికి తను చెప్పాల్సినది రాసిచ్చారు ఆయన. నాకు మాత్రం ఒక పెద్ద తోక పుస్తకంలోని కాయితం చింపి, ఒక ఏడెనిమిది శ్లోకాలు రాసి ఇచ్చారు. అవన్నీ కంఠస్తం చేయమన్నారు. నేను సరేనంటూ ఆ కాయితం తీసుకుని పక్కకి వెళ్లాను. ఈలోపు కిలకిలమని నవ్వుతూ "కుంటాట" ఆడుకుంటున్న 'చిన్న అమ్మవార్లు' కనిపించారు. అంతే. ఇక కాగితం ఏమి కనిపిస్తుంది? అది అలాగే మడతపెట్టి గౌను జేబులో పెట్టుకుని, కుంటాట అమ్మవార్ల వైపు పరుగు తీశాను. మధ్యాహ్నం టయానికి కుంటాట అయ్యింది. ఆ తర్వాత 'అంటుకునే ఆట', 'స్తంభాలాట', 'కరెంట్ షాక్', ఇత్యాది ముఖ్యకార్యక్రమాలన్నీ అయ్యేసరికి సాయంత్రం అయ్యింది. ఇహ అలసట వచ్చింది. పగలంతా పరుగులు తీస్తూ, మధ్య మధ్యలో కాగితం తీసి, మళ్ళీ విప్పకుండానే జేబులో పెట్టేసుకుంటూ, గురువు గారి గదిని మాత్రం చాలా చాకచక్యంగా ఎవాయిడ్ చేస్తూ గడిపేశాను. సాయంత్రం ఆడుకున్న ఫ్రెండ్స్ లో ఒకరైన లలిత ఇంటికి తనతో వెళ్లాను. వాళ్ళ అమ్మగారికి నాటకం గురించి


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

చెప్పింది లలిత. ఆమెకు సరిగా చెప్పటం రాలేదు, వచ్చినా ఆవిడకి అర్థం కాలేదు. నేను విడమర్చి, విపులంగా వివరించాను. ఆవిడ స్టేజీ ఎక్కబోయే తన కూతురికి వాళ్ళ బట్టలకొట్టు నుంచే ఒక కొత్త పట్టుచీర తీసుకొచ్చి కట్టి, ముస్తాబు చేశారు. "నా కూతురు అమ్మవారి వేషం వేయబోతోంది" అంటూ మురిసిపోయారు. "నేను పెద్ద అమ్మవారిని" అని నేను మనసులోనే గర్వపడ్డాను. మళ్ళీ ఆశ్రమానికి పరుగు పరుగున వచ్చాను. లలిత చీర కట్టుకుని వస్తోందనీ, నాకూ నాటకానికి చీర కట్టమనీ మా అమ్మగారిని అడిగాను. ఆవిడ తెచ్చుకున్న వాటిలో ఒక చీర తీసి కట్టారు. అది పట్టుచీరలా మెరవట్లేదు. అయినా సరిపెట్టుకున్నాను.

చీర కట్టించుకోవటం మీద ఉన్న ధ్యాస అప్పటికీ నేను శ్లోకాలను బట్టీ కొట్టటంలో పెట్టలేదు. అసలు గురువుగారు నాకు శ్లోకాలు రాసిచ్చారని కూడా మా అమ్మగారికి తెలియదు. తెలిస్తే ఆడుకోనివ్వరని నేనే చెప్పలేదు. తీరా చల్లబాటు వేళ భక్తులు అందరూ చేరేసరికి నాటకం అని మైకులో ప్రకటించేశారు. నాకు ఆ ఏడెనిమిది శ్లోకాలలో రెండున్నర శ్లోకాలు మాత్రం వచ్చాయి. చిలకపచ్చరంగు గళ్ళచీరతో స్టేజీ ఎక్కేసి బల్లమీద ఆయన చెప్పినట్లు నుంచున్నాను. నా కాళ్ళ పక్కన పట్టుచీర కట్టుకున్న లలితతో కలిసి నలుగురు చిన్న అమ్మవార్లు దక్షిణహస్తాన్ని చూపిస్తూ కూర్చొని ఉన్నారు. నా దక్షిణహస్తం కూడా జనాన్ని దీవిస్తూనే ఉంది. వామహస్తం మాత్రం కొంగు వెనక గుప్పెట్లో ఉన్న కాగితాన్ని నలిపేస్తూ పట్టుకుంది. బల్ల పక్కన పంచ కట్టుకుని, తలపాగా పెట్టుకుని మా తమ్ముడు నుంచుని ఉన్నాడు. ఆ పక్కన గురువుగారు మైకు ముందు నుంచున్నారు.

మా తమ్ముడికి ఇచ్చిన పాత్ర 'ఇంద్రుడు' కదా? అతను అమ్మవారి గొప్పతనం అర్థం కాక దేవతలందరి తరఫునా "నీవెవరు?" అని అడుగుతాడు. అప్పుడు అమ్మవారు "నేనే అన్నీ, అంతా నేనే. నేను అంతటా వ్యాపించి ఉన్నాను, నీలోనూ ఉన్నాను...." ఇలా రకరకాలుగా తనను గురించి తాను వివరిస్తుంది శ్లోకాలలో. ఇంద్రుడికి అర్థం కాక మళ్ళీ మళ్ళీ అడుగుతుంటాడు. ఇలా ఇంద్రుడికీ, అమ్మవారికీ సంస్కృతంలో జరిగే సంభాషణని గురువుగారు తెలుగులోకి అనువదించి, వివరించి, వ్యాఖ్యానించి ప్రేక్షకులకి చెప్పాలి. అదీ ఆయన ఆలోచన. ఇక నాటకం మొదలయ్యింది. గురువుగారు నాటకం నేపథ్యాన్ని వివరించారు ప్రేక్షకులకి. అప్పుడు మా తమ్ముడు అందుకున్నాడు. తన డైలాగు చెప్పాడు. "భవతీ కా?" (తల్లీ నీవు ఎవరు?). నేను నాకు బాగా వచ్చేసిన మొదటి శ్లోకాన్ని చెప్పేశాను. గురువుగారు విడమర్చి తెలుగులో చెప్పారు. ఇంద్రుడికి ఇంకా అర్థం కాలేదు. మళ్ళీ "భవతీ కా?" అన్నాడు. నేను రెండోశ్లోకాన్ని టకటకా చెప్పేశాను. నలుగురు చిన్న అమ్మవార్లూ బల్లపై వంకరగా సర్దుకు కూర్చోవటం వల్ల లాగుతున్న నడుములకి నిట్టూర్పులు విడుస్తున్నా ఓపిగ్గా కుడిచేత్తో జనాన్ని దీవిస్తూ ఉన్నారు. నా రెండోశ్లోకానికి గురువుగారు అర్థం వివరించారు.

అర్థం కాని ఇంద్రుడు మళ్ళీ "కా భవతీ?" అన్నాడు. అమ్మవారికి టెన్షన్ మొదలయ్యింది. మూడోశ్లోకంలో రెండు పాదాలు నిర్భయంగా చదివేసి, మిగిలిన రెండుపాదాలనూ కాగితంలో చూసి నట్టుకుంటూ చదివాను. ప్రేక్షకులు చిన్నగా నవ్వుతున్నట్లు అనుమానం వచ్చింది. తలెత్తి చూశాను. వయసు మళ్ళిన భక్తులు నన్ను చూసి నవ్వుతున్నారు. కొంచెం కోపం వచ్చింది నా భక్తుల మీద నాకే. గురువుగారు మూడోశ్లోకాన్ని కూడా వివరించారు. ఇప్పుడు కోపంతో పాటే భయమూ వేసింది "సగం వచ్చిన శ్లోకానికే నవ్వారు, ఇకపై శ్లోకాలే రావు కదా?" అని.

ఇంద్రుడు "కా భవతీ?" అని అననే అనేశాడు మళ్ళీ! ఇక తప్పదు. గురువుగారు వ్యాఖ్యానిస్తూ "ఇంకా ఇంద్రుడికి అర్థంకాలేదు అమ్మవారి గొప్పతనం. ఇప్పుడు అమ్మవారు ఇంద్రుడికి అర్థం అయ్యేటట్లు కాగితం చూసి చెప్తుంది" అన్నారు 'కాగితం చూసి' అనే మాటని ఒత్తి పలుకుతూ. జనం అంతా గొల్లుమని నవ్వారు. ఈసారి అన్ని వయసులవాళ్ళూ నవ్వారు. నా ముఖం కందగడ్డలా మారింది. నలుగురు అమ్మవార్ల మధ్య నుంచున్న నాకు ఆ ఇరుకులో కాళ్ళు వణికాయి. కుడిచెయ్యి సన్నగా ఊగుతోంది. ఎడమచేతిలో కాగితం చిన్నగా తడిసినట్లుంది. గొంతు పెగల్చుకుని నాలుగోశ్లోకాన్ని సాయం పట్టబోయాను. నా అవస్థ గ్రహించినట్లున్నారు గురువుగారు

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
**(908) 822-1181**

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

"మొదటి శ్లోకమే మళ్ళీ చెప్పేసెయి" అని మెల్లగా చెప్పారు. నేను గణగణా మొదటి శ్లోకాన్ని చెప్పేశాను.

ఆయన మాత్రం చెప్పినదే చెప్పకుండా అనుకున్న ప్రకారం అసలు శ్లోకాల అర్థాలు చెప్పసాగారు. ఇంకా నాలుగు సార్లు మా 'ఇంద్రుడు' తమ్ముడు "కా భవతీ?" అనటం, నేను ఒకటో శ్లోకాన్నే మళ్ళీ మళ్ళీ అప్పచెప్పేయటం, ఆయన కొత్త కొత్త అర్థాలు చెప్పటం జరిగిపోయాయి. కానీ నాకు ఇవేమీ పట్టట్లేదు. "కాగితం చూసి" అని ప్రత్యేకంగా ఆయన పలకటం, అందరూ గొల్లుమని నవ్వటం.. ఇదే పదే పదే నా మనసులో మెదులుతోంది. కళ్ళలో నీళ్ళు ఆపుకుంటూ, బుసలు వినపడనివ్వకుండా ఒకటోశ్లోకాన్ని చెప్తూ పోయాను. ఇది అంతా ఎప్పుడెప్పుడు అయిపోతుందా అని ఉంది. చాలా కోపం, ఉక్రోషం, కుళ్ళు, బాధ అన్నీ కలిసి వచ్చేస్తున్నాయి. ఐపోయింది అనగానే పరుగు పరుగున స్టేజీ దిగిపోయి, చీర కుచ్చిళ్ళు పట్టుకుని రూముకి పరుగెత్తుకెళ్ళి దాక్కున్నాను.

తర్వాత జరిగినదేమీ నాకు తెలియదు. నిద్ర లేచేసరికి చాలా సిగ్గుగా అనిపించింది. "ఒక్కరోజు ఆడుకోకపోతే ఏం పోయింది? ఆ శ్లోకాలే చదివేయాల్సింది" అనిపించింది. కానీ అదృష్టం కొద్దీ ఎవరికీ అది గుర్తులేదు. మర్నాటి పూజాకార్యక్రమాల్లో అందరూ బిజీ అయిపోయారు. నాకు మాత్రం ఎంత సిగ్గో! ఆరోజే కాదు. ఇప్పటికీ అది గుర్తొస్తే అనిపిస్తుంది "ఆ ఒక్క ఎనిమిది శ్లోకాలూ చదివేస్తే ఎంత బాగుండేది?" అని! **టైం మెషిన్ ప్లీజ్ ...**

---

## ఇ-చదువుడు

- **మాలతి నిడదవోలు**

రీడర్ అంటే చదివేవాడు, చదువునది, చదవబడేది, వాచకం ఇలా ఉన్నాయి అర్థాలు. వాటిని పెంచుకుంటూ పోతే, ఇ-చదివేవాడు (పుల్లింగం), ఇ-చదువునది (స్త్రీలింగం), ఇ-చదవబడేది (నపుంసకలింగం), ఇ-వాచకం (నపుంసకంలింగం) ఇలా భాషాభివృద్ధి చేసుకోవచ్చు. ఇ-చదువరి అంటే బాగుంటుంది కానీ బ్లాగులో చదువరులూ, చదువరిగారూ అపార్థం చేసుకునే అవకాశం ఉంది కనక ఇది నిషిద్ధం అని నిర్ణయించేను. ఈవిధమ్మున చాలా చాలా ఆలోచించగా, "చదువుడు" అన్నకొత్తపదం, "వాడుకరి"లా, సృష్టించడమే ఉత్తమమూ, క్షేమమూ అనిపించింది. నిజానికిది కొత్తపదం కాదు. గ్రాంథికభాషలో చదువుడు, చదువుము అన్నవి సంబోధనార్థకాలుగా వాడుకలో ఉన్నాయి కదా.

నేను నా నసాకేంతికబుద్ధితో బజారులోకి వచ్చిన సాంకేతికసంచయంమీద సదా ఓ కన్నేసి ఉంచుతాను. నాకు అందుబాటూ, వెసులుబాటూ అవగల వస్తువులమీద నిఘా ఇంకొంచెం పైస్థాయిలో ఉంటుంది. అలాటి వస్తుసముదాయంలో ఈ ఇ-చదువుడు ఒకటి. నేను బజారుకెళ్ళినప్పుడల్లా, అంటే కనీసం వారానికోసారి అక్కడ విద్యుత్ పరికరాలవిభాగాన్ని ఓమారు దర్శించుకుని ఆ లేబులలమీద సమాచారం చదువుకుని వచ్చేస్తాను, శనివారం శనివారం వెంకటేశ్వరుడిని దర్శించుకున్నట్టే. అవన్నీ అంతర్జాలంలో మరోమారు చూసుకుని తప్ప నాక్కావలసిన వస్తువులజోలికి పోను. ఈ ఇ-చదువుడు "చదువుడు", "చదువుడు" అని నన్ను పేరు పెట్టి మరీ పిలుస్తున్న భావన కలుగుతోంది కొంతకాలంగా. అంచేత కూడా "ఇ-చదువుడు" ఈ వస్తువుకి అన్వర్థనామధేయం అయిపోయింది. నేనే చేసేను.

ఈ ఇ-చదువుడు దాదాపు రెండేళ్ళగా కొనాలను కుంటున్నాను. సుమారుగా నాకున్నపాటి సాంకేతిక పరిజ్ఞానం లేనివారు కూడా "ఇది వాడుతున్నాం" అన్నతరవాత నాకు మరింత ఆవేశం పొంగుకొచ్చింది. తమకి తెలీనిదేముంది. మనం ఏదైనా కొనాలనుకోడానికి రెండు కారణాలుంటాయి. అందరికీ ఉందని ఒకటి, ఎవరికీ లేదని ఒకటీ కదా. సాధారణంగా నేను రెండో పద్ధతివేపే మొగ్గుతాను కానీ ఇప్పుడు మొదటికారణమే నన్ను ఆవేశించింది అధికతరంగా.

ఎభయి ఏళ్ళ నుంచీ నాకు పరిచయం వున్న ఒకరు, తనకి అట్టే సాంకేతికపరిజ్ఞానం లేదని చెబుతూ (బహుశా నాకున్నపాటి కూడా లేనివారు), వాళ్లమ్మాయి తనకి ఐపాడొకటి ఇచ్చిందనీ,



# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

- ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
  We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.
- ***The Atmosphere is one that your child likes and you like.***
  Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)
- ***The Doctor always communicates with the patient and parent.***
  You always receive clear, consistent and understandable communication ... Every Visit!
- ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
  We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.
- ***You receive assistance with insurance and payment plans.***
  We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: Guardian, United Concordia, Horizon, MetLife, Aetna, Cigna and many more

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

దానిలో తెలుగుసైటులు చూస్తున్నాననీ చెప్పేరు. అప్పుడు నేను మరీ రెచ్చిపోయేను. ఇంతమందికి ఉంది నాకు లేకపోతే ఎలా, ఆశ్చర్యం, అవమానం, అనుకుంటూ. నేను కూడా కొనితీరాలి అని తీర్మానించుకున్నాను. వాళ్లబ్బాయి "పైనెల్లో ఎమెజాన్ డాట్కాంవారు కిండిల్ ఫైర్ విడుదల చేస్తున్నారు, అది చూడండ"ని సలహా ఇచ్చేడు. అంచేత నవంబరువరకూ వేచి ఉండి, అది కొనేసేను.

కొనగానే, మొదట చూసింది తెలుగు పుస్తకాలు ఎలా చదవడం అని. వాళ్ళేమో పిడియఫ్ ఫార్మాట్లో ఉన్నవన్నీ చదవొచ్చన్నారు. అసలది చూసుకునే కొన్నాను. పైగా నాకు తెలిసిన ఒకరిద్దరు కూడా అదెంత చక్కగా, అనువుగా, తేలిగ్గా, అందంగా, హాయిగా ఉందో చెప్పేక నాకెందుకు సందేహాలొస్తాయి? మ్. వచ్చేయి అనతికాలంలోనే.

DLI లో పుస్తకాలు బియం.పి.పిడియఫ్. అన్న తోకతో దిగుతాయి. అవి కిండిల్లోకి దింపుకుంటే, ముఖపత్రం మాత్రం చక్కగా తెలుగులో కనిపించింది కానీ మిగతా పుటలన్నీ నాచిన్నప్పుడు ఒకటోతరగతి పలకలని తలపుకి తెచ్చేయి. ప్రతి పుటా ఒక నాపరాతి పలక అయి భాసించింది. హడావుడిగా ఎమెజాన్‌వారి కిండిల్ ఫోరంలోనూ, ఖాతాదారుల సలహా దారులతోనూ వారంరోజులు కుస్తీ పట్టి తెలుసుకున్నది ఈ క్రొంగ్రొత్త మరియు పురోభివృద్ధిపూర్వకమైన కిండిల్ ఫైర్ తెలుగుఅక్షరాలని గుర్తించదని. ఈమాట నేను అనడం లేదండీ. ఆ టెక్కు సపోర్టు మనిషి స్వయంగా నాతో చెప్పిన వాక్యం. అంచేత ఆ కిండిలు ఫైరుని తిరుగుటపాలో పుట్టింటికి పంపేయడం తప్ప నాకు గత్యంతరం కనిపించలేదు. వాళ్లు, పాపం, నాకు సానుభూతి చెప్పి, ఆవస్తురాజాన్ని వెనక్కి తీసుకున్నారు. నాకు మాత్రం ఇ-చదువుడు లేక దిగులుతో అన్నం, నీళ్లూ సహించక, నీరసం వచ్చేయసాగింది. ఇంట్లో ఎవరూ లేరు కానీ ఉంటే నాకోసం వాళ్లు బెంగ పెట్టుకోవలసిన పరిస్థితి అన్నమాట.

ఇలా కొంతకాలం సాగేక, ఇలా కాదు, సరికొత్తవస్తువులు మనకి అచ్చిరావు అనుకుని ముందటితరం కిండిలు కొన్నాను. దీనిపేరు కిండిల్ టచ్. అంటే అది బజారులో కొత్తగా దిగుమతి అయినరోజుల్లో నాకు తెలిసినవాళ్ళు కొన్న శాల్తీ అన్నమాట. ఇప్పుడేం కానున్నదో అన్న బెంగతో పోస్టులో వచ్చిన పెట్టె విప్పడానికి భయం వేసింది. రెండు రోజులపాటు దాన్ని అలాగే బల్లమీద ఉంచి అటూ ఇటూ తిరుగుతూ, దానివేపే చూస్తూ, ఆ పనీ ఈ పనీ చేసుకుంటూ గడిపేను. ఆ తరవాత మనసు చిక్కబట్టుకుని, ఆత్మబలం కూడ దీసుకుని, కానున్నది కాకమానదు అని గ్రహించి, పెట్టె తెరిచేను. నిజంగా ఆ క్షణంలో ఆహా, ఇంతకాలమూ నేను పడిన మనోవేదన అంతా అర్థరహితమే కదా అనిపించింది.

ఇనుమడించిన ఉత్సాహంతో, కడుపునిండా భోంచేసి, కిండిలు పట్టుక్కూర్చున్నాను. నామొదటి సమస్య ఇందులో స్కాబులు అడుకోడానికి వీలవునా, అవదా అని. దానికోసం నేను పడ్డ పాట్లు మరో చాటభారతం. అదెందుగ్గానీ, తెలుగు పుస్తకాలు కిండిలులో చదువుకోవాలన్నది నా ప్రథమ ముచ్చట. అంచేత హడావుడిగా DLI, తెలుగుపరిశోధన (teluguthesis.com), Archive.org సైటులలోంచి వీలయినన్ని పుస్తకాలు దింపేసుకున్నాను. అలా చేస్తుంటే నాకు అలనాటి లైబ్రేరియనుకళలు పడ్డట్టు అనిపించింది. అన్నట్టు చెప్పేనా, ఎమెజాను వాళ్ళయితే "ఎంతో చక్కగా పుస్తకాలు క్షణాలమీద మీ కిండిలులోకి నేరుగా దింపేసుకోవచ్చు" అంటారు కానీ నిజంగా ఆసూత్రం వాళ్ళసైటులో వాళ్ళు అమ్ముకుంటున్న పుస్తకాలకే వర్తిస్తుంది.

మనకి కావలసిన తెలుగుపుస్తకాలు ఇతరసైటులలోంచి దింపుకోడం అసాధ్యం అనను కానీ దానికో క్రతువు ఉంది. ముందు మన కంప్యూటరులోకి తెచ్చుకోవాలి. ఆ తరవాత, కిండిలులోకి పంపాలి. DLI అయితే చెప్పేను కదా, dli downloader అని మరో ప్రోగ్రాం అవసరం, కనీసం నా కంప్యూటరుకి. కొందరేమో అదేం అక్ఖర్లేదు, మాకు పుస్తకం చక్కగా కనిపిస్తోంది అంటున్నారు కానీ నాకు ఆ వివరాలు తెలీవు. ఇంతకీ వీటిని కిండిలులోకి పంపిన తరవాత, చూస్తే, పుస్తకాలయితే కనిపిస్తున్నాయి కానీ నీ ఇ-చదువుడు చదవగలిగితే చదువు అని సవాలు చేస్తున్నట్టుంది. ఎలా అంటే – చీమలరాజ్యంలో చీమలు యూనికోడ్‌లో తెలుగులో

ప్రచురించేయనుకోండి. ఊహించుకోండి. కిండిలులో అక్షరాలు పెంచుకోడానికి వసతి ఉంది అంటున్నారు కానీ ఆ వసతి అన్ని పుస్తకాలకీ పనికిరావడం లేదు. కృష్ణశాస్త్రిగారి పుస్తకంలో అక్షరాలు బాగానే పెరుగుతున్నాయి కానీ మల్లాది వసుంధరగారి తంజావూరు పతనం మాత్రం చీమలరాజ్యంలో చీమతలకాయలంత అక్షరాలతో కనిపిస్తున్నాయి. ఇక్కడ కనిపిస్తున్నాయి అన్నపదం అనుచితం. మీదగ్గర కిండిల్ టచ్ అన్న వస్తురాజం ఉంటే, అందులో మల్లాది వసుంధరగారి తంజావూరు పతనం చదవడానికి ప్రయత్నించి చూడండి.

నా మరో అపోహ – కంప్యూటరులాగే ఇది కూడా తెరమీద అక్షరాలు LCD వెలుగులతో కనిపించి, రాత్రుళ్ళు పక్కమీద పడుకుని, వేరే దీపాలు పెట్టకుండా చదువుకోవచ్చు అనుకున్నాను. అది కూడా అపోహ అని తేలింది. ఇప్పుడు దీపపువెలుగునిచ్చే భూతద్దం కోసం చూస్తున్నాను. ఇలాటివి – అంటే పల్చగా కాయితంలా ఉండే భూతద్దాలు చాలాకాలం క్రితం చూసేను కానీ ఇప్పుడు వాటికి కాలదోషం పట్టినట్టుంది. ఎక్కడా కనిపించలేదు. అంతర్జాలంలో ఒకటి కనిపించింది కానీ దానిధర ఇ-చదువుడుధరలో సగం ఉంది. అంటే నా ఇ-చదువుడు ఒకటిన్నరఇంతలు అవుతుందన్నమాట.

సరే, ఇంగ్లీషుపుస్తకాలు చూద్దాం అనిపించి, సంజయ్ గుప్తా నవల Monday Mornings కొన్నాను. ఇంతకుముందు చాలా సార్లే చెప్పేను నేను చదవడం చాలా తగ్గిపోయిందనీ, అందులో ఇంగ్లీషు పుస్తకాలు అస్సలు చదవడం లేదనీ. మరి ఈ మండే మార్నింగ్సు ఎందుకు కొన్నానంటే అది టీవీ పైలట్‌గా రాబోతోంది. ఇంకో కారణం కూడా ఉంది కానీ అది రహస్యం. పోతే, ఇ-చదువుడుకి సంబంధించినంతవరకూ, ఆ ఆంగ్లపదాలు నా ఇ-చదువుడులో "చదువుడు, చదువుడు" అని అరుస్తున్నట్టు కనిపిస్తున్నాయి. ఆహా, ఈ ఇ-చదువుడుమూలంగా నాఇంగ్లీషు పుస్తకాలచదువు అభివృద్ధి పొందగలదనిపిస్తోంది కానీ ఇది ఎంతకాలం సాగునంటే, వేచి చూడవలెను.

ఇప్పుడు "ఈ కచేరీ" ఎందుకు పెట్టేనంటే, కిండిలు టచ్ గల ధీమంతులు నాసమస్యకి ఏమైనా పరిష్కారం చెప్పగలరని ఒకటీ, కొత్తగా కొనదలుచుకున్నవారు మరింత విస్తృతంగా పరిశోధనలు చేసి తమకి అనువైన వెర్షను కొనుక్కొనగలరని మరోటి. అన్నట్టు మరి ఇప్పుడు నేను దీన్ని కూడా పుట్టింటికి తోలేస్తానా అని మీకెవరికైనా సందేహం కలుగుతుందేమో. లేదు. పంపను. అందరికీ ఉన్నప్పుడు నాకు లేకపోవడం చాలా చిన్నతనంగా అనిపిస్తోంది. ప్రస్తుతానికి, తలకింద పెట్టుకు పడుకుంటున్నాను. కాలక్రమంలో దాన్నేం చేస్తానో ఆ సమయం వచ్చినప్పుడు చెప్తాను.

---

## నవ ఉగాది గీతం

**ఝాన్సీ యలమంచి, ఎడిసన్, న్యూజెర్సీ.**

ఎక్కడో వేపపూసి
మామిడి కాసి
చింత చెరకు కలసి
కోయిల కూసి
వసంత ఋతువు
వుగాది వస్తుంది
ఇక్కడే ఆ కలయికే
కమనీయ కనువిందై
ఆ గానమే పరవశ
నాదమై నాట్యమై

యుగయుగానికి
నవ ఉగాది వస్తుంది
ప్రవాసాంధ్రులందరిని
బంధువులను చేస్తుంది
తరతరాల సంస్కృతి
తమదేనని చాటుతుంది
షట్ఋతువులకు
షడ్రుచుల యుక్తితో
సప్తస్వర రాగముల స్ఫూర్తితో
అష్టధిగ్గజముల

కవితా సంపత్తిలో
నవరస భంగిమల భక్తితో
యుగ యుగానికి
నవ ఉగాది వస్తుంది
తెలుగువారి కీర్తి తేజరిల్లుతూ
తెలుగు నేలను మురిపిస్తుంది
అగ్రరాజ్యములో అంధ్రభాష
ఖ్యాతియై
ఆంధ్రుల ఆతిధ్యం ప్రీతియై
రక్షక దళము

రాజకీయ రంగములో
ఆంధ్రులు మేధోశక్తులై
సాంకేతిక పరిజ్ఞానములో
బహుముఖ ప్రజ్ఞావంతులై
తెలుగుజ్యోతి ప్రజ్వరిల్లుతూ
యుగయుగానికి
నవ ఉగాది వస్తుంది
అభినందనల ఉగాది
తెస్తుంది నవతరానికి
నవ జాగృతి

## న్యాయం, అన్యాయం

**--- డాక్టర్ గవరసాన సత్యనారాయణ**

కృతయుగంలో ధర్మం నాలుగు పాదాల మీద, త్రేతాయుగంలో ధర్మం మూడు పాదాల మీద, ద్వాపర యుగంలో ధర్మం రెండు పాదాల మీద, కలియుగంలో ధర్మం ఒంటికాలు మీద నిలబడు తుందని మన పెద్దలు చెప్పారు. కాలము కదులుతుంటే ధర్మము తరిగిపోతుంది అని దీని అర్థము. కలియుగములో ఉన్నాము కాబట్టే ధర్మం ఒక కాలు మీద నిలబడింది, అందు వల్లనే సంఘములో అవాంఛనీయమైన మార్పులు వస్తున్నాయి. ధర్మం అంటే ఏమిటి?

**ధర్మము, న్యాయము ఒకటేనా?**

మనుస్మృతి ప్రకారం హిందువులకు ధర్మము ఏది? వర్ణాశ్రమధర్మమే (కులాలను బట్టి ఎవరు ఏమిచేయాలో చెప్పేది) ధర్మము. మానవుల జీవితంలో నాలుగు దశలు ఉన్నాయి. అవి బ్రహ్మచర్యం, గృహస్తు ఆశ్రమం, వనవాసం, సన్యాసం. ఆయా కులాన్నిబట్టి, దశను బట్టి, వృత్తిధర్మాన్ని నిర్ణయించారు. ధర్మాన్నిఎవరైతే ఉల్లంఘిస్తారో వారికి శిక్ష పడేది. నేటి సమాజ ములో చట్టానికి వ్యతిరేకముగా, న్యాయసూత్రాలకు విరుద్ధముగా ప్రవర్తించిన వారికి శిక్ష పడుతుంది. శిక్షకు ఆధారము అధర్మము లేదా అన్యాయము. అందువల్లన ధర్మము అన్నా, న్యాయము అన్నా, అవి రెండు ఒకటే అనే భావన కలుగుతుంది.

పాశ్చాత్యదేశాలలో న్యాయం (అంటే జస్టిస్) అన్నది ఏమిటో గ్రీకో-రోమన్లు, ఆతరువాత క్రైస్తవులు నిర్వచించారు. గ్రీకో-రోమన్ల దృష్టిలో న్యాయం అంటే "నీతిగా బ్రతికాలి, ఎవరికీ హాని కలుగ చేయరాదు, ఎవరికి ఏదైతే న్యాయమో అది న్యాయముగా ఇవ్వాలి." మనవారు ధర్మ-అర్థ- కామ-మోక్షము అనే నాలుగు పురుషార్థములను గురించే చెప్పారు కాని న్యాయం గురించి ప్రత్యేకముగా చెప్పలేదు. వ్యక్తిగా సాధించవలసినవి పురుషా ర్థములు. సంఘపరముగా సాధించవలసినది ధర్మం లేదా న్యాయం. ఎపుడైతే ఆదిమానవుడు వేటను విడిచి వ్యవసా యాన్ని చేపట్టేడో అపుడే దోపిడీ, దొంగతనము మొదలయింది. గుంపులను రక్షించటానికి ఎన్నుకోబడిన నాయకుడు వ్యవసాయము చేయకుండా తనకు, తన కుటుంబానికి అవసరమైన దినుసులను మిగిలిన వారినుండి సేకరించే వాడు. గుంపులు అన్నిటిని కలపి రాజ్యముగా ఏర్పాటుచేసిన నాయకుడు రాజు అయ్యేవాడు. ఆరాజుకి, రాజు క్రింద పనిచేసేవారికి, పండించిన పంటలో కొంత భాగము రాజుకి శిస్తుగా ఇచ్చేవారు.

ఎపుడైతే ధర్మాన్ని పక్కకు పెట్టి, డబ్బును లేదా కామాన్ని ఎవరు కోరుకున్నారో, అపుడే వారికి తగిన శిక్ష విధించవలసి వచ్చేది. ఈ శిక్ష ఎలా విధించాలి అని చెప్పేదే మనుస్మృతి. శిక్ష అమలు చేయాల్సిన వాడు రాజు కాబట్టి వాడికి దండము అవసరమయింది. దీనినే దండనీతి అన్నారు.

మరొక న్యాయం గురించి కూడా ప్రస్తావన ఉంది. కౌటిల్యుడు రాసిన అర్థశాస్త్రములో "ఎక్కడైతే దండనాధుడు ఉండడో (అంటే న్యాయం కోసం దండాన్ని వాడారో) అక్కడ మత్స్యన్యాయము ప్రకారము బలవంతుడు బలహీనుడను లొంగదీసుకొని లాభం పొందుతాడు. అందువల్లన దండాధరుడు అయిన రాజు మత్స్యన్యాయాన్ని వ్యతిరేకముగా తీర్మానించి, బలహీనులకు రక్షణ కల్పించాలి" అని ఉంది. మత్స్యన్యాయము అంటే చిన్న చేపను పెద్ద చేప మింగేస్తుంది. ఇది 'న్యాయము' కాదు అన్నది తెలుసుకుని, మత్స్యన్యాయాన్ని తిరస్కరించారు.

**కులమూ, న్యాయమూ**

సనాతన ధర్మము ప్రకారము నాలుగు (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, సూద్రకులాలు) వర్ణాలున్నా, నిజానికి భారతదేశములో వేలకొలది కులాలు ఉన్నాయి. వ్యవసాయమే ప్రధానవృత్తి అయిన భారత దేశములో వ్యవసాయరంగానికి, గృహస్తులకు ఉపయోగపడే పనిముట్లు గాని, లేదా వస్తువులను గాని తయారు చేసేవారు కులాలుగా ఏర్పడ్డారు. ఆధునికి పరిభాషలో "డివిజన్ అఫ్ లేబర్" అని సరిపెట్టుకోవచ్చును. ఏడం స్మిత్ గారు రాసిన పుస్తకం "ఏన్ ఇంక్వైరీ ఇంటు ది నేచర్ అండ్ కాసేస్స్ అఫ్ ది వెల్త్ అఫ్ నేషన్స్(1776 )"

అప్పట్లో భారతదేశ భాగ్యానికి కారణం కులవిభజన. జస్టిస్ మార్కండేయ కట్జు గారు రాసిన వ్యాసం ప్రకారం "మన

దేశాన్ని పట్టుకు పీడించే సాంఘిక దురాచారాలలో "కేస్టు సిస్టం" ఒకటి. దేశ సమస్యలను పరిష్కరించాల్సిన సమయంలో మనం అందరము కలసి మెలిసి ఉండాలి. కాని కులవిభజనవల్లన సంఘములో, రాజకీయ జీవితంలో సంక్షోభము మొదలైంది. దేశము బాగుపడాలి అంటే కులాలు పోవాలి" అని జస్టిస్ మార్కండేయ కట్జు గారు అన్నారు.

**ముస్లింల పరిపాలన-న్యాయము**

హిందురాజులను ఓడించిన తరువాత మహమ్మదీయులు భారతదేశాన్ని పరిపాలించారు. మహమ్మదీయుల పరిపాలనలో న్యాయం ఏవిధముగా నిర్ణయించబడింది? "ది అడ్మినిస్ట్రేషన్ అఫ్ జస్టిస్ ఇన్ మిడేవల్ ఇండియా" అన్న పుస్తకాన్ని ముహమ్మద్ బషీర్ అహ్మద్ గారు (అలీగర్ ముస్లిం యూనివర్సిటీ) 1941 లో రాసారు. మహమద్ ఘోరికి సేవకుడు అయిన కుతుబుద్దిన్ ఐబెక్, 1260 సంవత్సరములో, ఉత్తరభారతములో ముసల్మాన్ సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ముస్లిములకు పవిత్ర గ్రంధమైన కురాన్ ఆధారముగా న్యాయ నిర్ణయము చేసేవారు. ముస్లింలు పరిపాలించిన సంవత్సరాలలో కూడా గ్రామాల్లో "పంచాయతి సభలు" ఉండేవని, అవి గ్రామాల్లో జరిగిన తగవులు, వ్యాజ్యాలపై న్యాయ నిర్ణయము చేసేవని తెలుస్తున్నది. న్యాయనిర్ణయం చేసే ముందు ఆయాప్రాంత ఆచారాలను పరిగణనలోకి తీసుకునేవారు. ముస్లిం న్యాయశాస్త్రం ప్రకారం ముస్లింలకే శిక్ష పడుతుంది. ముస్లింలు కానివారికి వారి ఆచారాలను బట్టి శిక్ష ఉండేది. హిందూరాజు "దైవ సంభూతుడు," శిక్షించటానికి దండాన్ని ధరించినవాడు, సామాన్యులకు వర్తించే న్యాయసూత్రాలకు అతీతుడు, అని హైందవరాజ్యములోని ప్రజలు నమ్మేవారు. కాని ముస్లిం పరిపాలనలో సుల్తాన్ అయినవాడు కూడా కొరాన్ ప్రకా రం నడుచుకోవాలి. సుల్తాన్ కురాన్ కు వ్యతిరేకముగా ప్రవర్తిస్తే, సుల్తాన్ పై ప్రజలు వ్యాజ్యం వేయ వచ్చును. షరియా న్యాయసూత్రాల ప్రకారం "సుల్తాన్(రాజు) అయినవాడు ఏ తప్పు చేయడు" అనిలేదు. డాక్టర్ వేసీ ఫిట్జ్ గెరాల్డ్ (బొంబాయి గవర్నరు 1867 - 1872) రాసిన దాని ప్రకారం "కాలిఫ్ (రాజు) ఒమర్, కాలిఫ్ రషీద్ లు తమకు వ్యతిరేకముగా ఇచ్చిన తీర్పులను శిరసావహించారు."

**బ్రిటిష్ వారి పరిపాలనలో న్యాయము**

ముస్లిం పరిపాలనను అంతమొందించి బ్రిటిష్ వారు భారతదేశాన్ని 1857 సంవత్సరము నుండి పరిపాలించారు. "ఇండియన్ పీనల్ కోడ్" ను బ్రిటిష్ వారు 1860 సంవత్సరములో ప్రవేశపెట్టారు. అందులో 312 సెక్షన్లు ఉన్నాయి. ఈ పీనల్ కోడ్ కి ఎన్నో మార్పులు, చేర్పులు చేసారు. ది కోడ్ అఫ్ క్రిమినల్ ప్రోసీచర్, 1973 (CrPc) అనే శాసనము ఆ తరువాత వచ్చింది. ఆస్తి, డబ్బు, హోదా వంటి విషయాలపై వచ్చిన వ్యాజ్యాలను విచారించుటకు "ది కోడ్ అఫ్ సివిల్ ప్రోసీచర్" ను 1908 సంవత్సరములో బ్రిటిష్ వారు ప్రవేశపెట్టారు. "అడ్మినిస్ట్రేషన్ అఫ్ జస్టిస్ ఇన్ బ్రిటిష్ ఇండియా" అన్న పుస్తకాన్ని 1858 సంవత్సరములో "విల్లియం హెచ్ మోర్లె" గారు రాసారు [1] బ్రిటిష్ వారి పరిపాలన అని చెప్పినా, ఈ పుస్తకం ఈస్ట్ ఇండియా కంపెనీ వారి పరిపాలనలో జరిగిన విషయాలను, హిందూ రాజుల పరిపాలనలో న్యాయం ఏవిధముగా నిర్ణయించబడిందో రాసారు. భారతదేశములో మొదటి స్వతంత్ర యుద్ధం (మ్యుటినీ) 1857 సంవత్సరంలో జరిగిందని మనం గుర్తు పెట్టుకుంటే, ఈ పుస్తకం ఆ మరుసటి సంవత్సరం వెలువడింది. ఈస్ట్ ఇండియా కంపెనీ వారి ఆధీనములో బెంగాల్, మద్రాస్, బొంబాయి ప్రెసిడెన్సీలు ఉండేవి. అక్కడ న్యాయస్థానాలు ఉండేవి. మద్రాస్ ప్రెసిడెన్సీలో రాబర్ట్ క్లయివు మొదటి కొడుకు ఎడ్వర్డ్ 1802 సంవత్సరములో న్యాయస్థానాలను ఏర్పాటు చేసాడు. గ్రామాలలో పంచాయితీలు ఉండేవి. అవిచేసిన తీర్మానాలను గ్రామమునసబు అమలు చేసేవాడు. ఆస్తి విలువ మూడు వందల రూపాయలకు మించినా, చేసిన నేరము పెద్దది అయినా, పై అధికార్లకు తెలిపే హక్కు గ్రామ మునసబుకి ఇచ్చారు. గ్రామ మునసబు చెప్పినదానిపై "అప్పీలు" చేయదలచుకొంటే జిల్లా కోర్టులకు గాని, లేదా సిటీ కోర్టులకు గాని "అప్పీలు" చేయవచ్చును. కలకత్తా, మద్రాస్, బొంబాయి మొదలగు నగరాలలో "సాదర్ దివానీ అదాలత్ (న్యాయస్థానాలు)" ఉండేవి.

---

[1] (http://archive.org/stream/administrationof 00morluoft#page/n3/mode/2up)


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

జిల్లా కోర్టులలో తీర్పు నచ్చకపోతే "సుద్దర్ దివానీ అదాలత్" అనే కోర్టుకు పోవచ్చును. మొదట్లో గవర్నరు జెనెరల్ ఆఖరి తీర్పుచెప్పే న్యాయనిర్ణయాధికారిగా ఉన్న, ఆ తరువాత, బ్రిటిష్ ప్రభుత్వం వారు మార్పులు చేసి, లండన్ లో ఉన్న ప్రివీకౌన్సిల్ కి, 10,000 కంపెని రూపాయలకు మించిన వ్యాజ్యం అయినప్పుడు "అప్పీలు" చేసుకోవచ్చును అని 1845 సంవత్సరములో శాసనం చేసారు. ఈస్ట్ ఇండియా కంపెనీ వారి లేదా బ్రిటిష్ వారి పరిపాలనలో బ్రిటిష్ పౌరులు వేరు, నేటివులు (భారతీయులు) వేరు అని రెండు జాతులుగా విభజించారు. ఈ విభజన వల్లన భారత దేశానికి ప్రత్యేకముగా పెంపొందించిన న్యాయసూత్రాలు బ్రిటిష్ పౌరులకు వర్తించవు. హిందువులకు ఉపయోగపడే న్యాయ సూత్రాలు వేరు, మహమ్మదీయులకు వర్తించే న్యాయ సూత్రాలు వేరు. బ్రిటిన్ లో ఉన్నన్యాయవ్యవస్థను భారతదేశములో ప్రవేశపెట్టినా, ఈస్ట్ ఇండియా కంపెనీ వారు మనువు చెప్పిన నీతిసూత్రాలను హిందువులకు, కురాన్ ఆధారముగా నీతిసూత్రాలను మహమ్మదీయులకు అన్వయించేవారు.

**స్వతంత్ర భారత దేశములో న్యాయం**

భారతదేశ రాజ్యాంగాన్ని 26 జనవరి 1950 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. రాజ్యాంగం ఉపోద్ఘాతములో "భారతదేశ ప్రజలైన మేము, సార్వభౌమమైన, సామ్యవాదము కూడిన, మత సంబంధములేని, ప్రజాస్వామ్య రిపబ్లిక్ గా రూపొందుటకు నిర్ణయించాము. పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఇవ్వాలని తీర్మానించాము. రాజ్యాంగము వచ్చి 62 సంవత్సరాలు గడచినా పౌరులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం చేకూరలేదు.

**సాంఘిక న్యాయము**

సాంఘిక న్యాయము అంటే పౌరులందరినీ సమానంగా చూడాలి. కులం, రంగు, మతం, స్త్రీ పురుష భేదం లేకుండా, పౌరులందరు సమానము. స్కెద్యుల్డ్ కులాలు, స్కెద్యుల్డ్ తెగలు (దళితులు), వెనుకబడినకులాల వారికి సామాజిక పరిస్థులను మెరుగుపరచేది సాంఘిక న్యాయము. జవహర్ లాల్ నెహ్రు గారు రాజ్యాంగ అసెంబ్లీలో "ఆకలితో అలమటించేవారికి ఆహారం, బట్టలు ఇవ్వాలి, ప్రతి భారతీయుడు ప్రగతికి మార్గాన్ని ఎన్నుకునే అవకాశం ఇవ్వాలి," అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన నాయకుడు డాక్టర్ భీంరావు అంబేద్కర్. ఆయన కృషివల్లనే సామజిక న్యాయం అందరికి లభించింది. ఈ విషయాలను అనురాగ్ శ్యాం రస్తోగి గారు "కాన్సెప్ట్ అఫ్ సోషల్ జస్టిస్ అన్డెర్ ఇండియన్ కాన్స్టిట్యూషన్"[2] అనే వ్యాసాన్ని 23 ఏప్రిల్ 2011 తేదిన రాసారు. కులాలన్నీసమానమే అన్న ఐడియా వేల సంవత్సరాల నుండి వస్తున్నవర్ణ ఆశ్రమ ధర్మానికి విరుద్ధము. అన్ని కులాల వారికి సమానముగా సాంఘిక న్యాయము ఇవ్వాలి అంటే కులాన్ని బట్టి సంఘాన్ని విడదీయకూడదు. దళితులకు ఉద్యోగాలు లభించుటకు, రాజకీయములో రాణించుటకు, భారతదేశ రాజ్యాంగమే కారణము. మనకు స్వతంత్రం వచ్చి 62 ఏళ్ళు గడచినా వెనుకబడిన జాతులు (కులాలు) సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడే ఉన్నాయి. వారికి ఎన్ని సదుపాయాలు రాజ్యాంగపరంగా సమకూర్చినా, వెనుకబడిన జాతులు (కులాలు) వెనుకబడే ఉన్నాయి. ప్రభుత్వం నడుపుతున్న నేతలు తిరిగి ఎన్నిక కావాలంటే వెనుక బడిన జాతుల (కులాలు) వారి ఓట్లు కావాలి. అందువల్లన వెనుకబడిన జాతులు (కులాలు) ఎప్పటికి వెనుకబడి ఉంటేనే వారి ఓట్లు అధికారములో ఉన్న నేతలకు వస్తాయి.

**ఆర్థిక న్యాయము**

ఆర్థికన్యాయము అంటే పౌరులందరికీ సమాన అవకాశాలు కలుగుచేయాలి. ఆనందంగా జీవనం గడుపుటకు అవకాశం పౌరులందరికీ ఉండాలి. బీదవారు అన్యాయానికి గురి అవుతారు అన్న విషయం మనకు తెలుసు. బీదరికం పోయినపుడే న్యాయం లభిస్తుంది. అందువల్లనే బీదరికం నిర్మూలనకు ప్రభుత్వం కృషిచేస్తోంది. బీదవారు ఎవరు? యునైటెడ్ నేషన్స్ డెవలెప్మెంట్ ప్రోగ్రామ్ వారి లెక్కలలో 37.2 శాతం భారతీయులు బీదలుగా ఉన్నారు. ఈ మధ్య ప్లేనింగ్ కమిషన్ వారు విడుదల చేసిన బీదరికపు లెక్కలు అందరిని ఆశ్చర్యములో ముంచెత్తాయి. ప్లేనింగ్ కమిషన్ వారి లెక్కలు

[2] (http://www.lawyersclubindia.com/articles/Concept-Of-Social-Justice-Under-Indian-Constitution-3685.asp#_ftnref10)


నమ్మదగినవిగా లేవు. ఇప్పటికి బీదవారి పిల్లలు మరుగుజ్జులుగా, సన్నగా కనిపిస్తున్నారు. ప్రపంచములో మూడవ వంతు పిల్లలు, తగిన పోషకాహారము లేక, "మాల్ నరిషుడ్" గా భారతదేశములో కనిపిస్తున్నారు. 2011 సంవత్సరములో 'ప్రపంచ ఆకలి లెక్కలు" (గ్లోబల్ హంగెర్ ఇన్డెక్సు) తయారు చేసినప్పుడు తేలినది ఏమిటి అంటే భారతదేశములో ఆకలితో అలమటించే వారి సంఖ్య తగ్గు ముఖం పట్టే బదులు పెరిగింది. ("2011 Global Hunger Index Report". International Food Policy Research Institute (IFPRI).[3] ప్రభుత్వ ఆధ్వర్యములో నడుస్తున్న చౌక దుకాణాలు (Public distribution) ద్వారా ఆహార దినుసులను తక్కువ ఖరీదుకు ఇచ్చినా, బీదవారి పరిస్తితి మెరుగుపడ లేదు. బీదవారి ఆదాయం పెరిగే మార్గాలను వారికి చూపించినపుడే బీదరికం పోతుంది. భారత్ రాజ్యాంగములో సామాజిక, ఆర్ధిక, రాజకీయ న్యాయం అందరికి ఉండాలని రాసినా ఆ న్యాయం గగనంలో చందమామ వలె మనకు అందుబాటులో లేదు.

**రాజకీయ న్యాయం**

మన రాజ్యాంగము సాంఘిక, ఆర్ధిక, రాజకీయ న్యాయముతో పాటు స్వేచ్ఛ, సమానత్వము, సౌభ్రాతృత్వమును ప్రసాదించింది. సోషలిస్టు అనే పదం రాజ్యంగములో 1974 (42 వ ఎమెండ్ మెంట్) సంవత్సరములో చేర్చటం వల్లన పౌరులందరికీ సమాన హోదా, హక్కులు కలిగాయి. భారదేశము ప్రజాస్వామ్యం. అంటే 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు ఉంటుంది. కులం, జాతి, రంగు, లింగనిర్ధారణ, మతములపై ఆధార పడకుండా అర్హులైన వారందరికీ ఓటు హక్కు ఉంటుంది. ఎవడైతే ఎక్కువ ఓట్లు సంపాదించి ఏం.ఎల్.ఎ. గా లేదా ఏం.పి. గా గెలుపొందుతాడో వాడే (ఆమె) నాయకుడి (నాయకురాలిలా) గా చెలామణి అవుతున్నారు. ఎక్కువ ఓట్లు సంపాదించే ప్రక్రియలో డబ్బును, మద్యాన్ని, శుష్క వాగ్దానాలను రాజకీయనాయకులు వాడుతున్నారు. తప్పుదారిలో గెలుపొందిన ఏం.ఎల్.ఎ. లను లేదా ఏం.పి. లను వెనుకకు పిలిపించే హక్కు (రైట్ టు రికాల్) మనకు లేదు. ఏం.ఎల్.ఎ.లు లేదా ఏం.పి.లకు శాసనము చేసే అధికారము మనం (అంటే ఓటర్లు) ఇచ్చాము. మనం ఇచ్చిన అధికారాన్ని సొంతానికి వాడుకుని లబ్దిపొందిన నాయకులు బోలెడంత మంది ఉన్నారు. ఇటీవల వెలుగులోనికి వచ్చిన "స్కాములు" అన్నీ ఈజాతికి చెందినవే. లార్డు ఎక్టన్ గారు "అధికారము అవినీతికి దారి తీస్తుంది, సంపూర్ణ అధికారం సంపూర్తిగా అవినీతికి దారి తీస్తుంది" అని 1887 సంవత్సరములో చెప్పారు.

**అన్యాయము**

ఎక్కడైతే న్యాయం లేదో అక్కడ అన్యాయము రాజ్యమేలుతుంది. ఏది న్యాయం? ఏది అన్యాయం? నేరము చేయని వాణ్ని తీసుకుని వెళ్లి జైలులో వేయటం, దొంగవేషము వేసి (పోలీసు వేషము వేసి) ప్రజలను దోచుకోవటం, దొంగ లెక్కలు రాసి, రాని వారిని వచ్చినట్లుగా చూపి (Mahatma Gandhi National Rural Employment Guarantee Act) కాంట్రాక్టర్లు డబ్బు తీసుకోవటం, రాజ్యపాలన చేసేవారు లంచాలు తీసుకోవటం, ఇవి అన్యాయానికి మచ్చుతునకలు. ఈ అన్యాయాలను అరికట్టాలి అంటే చట్టములో మార్పులు చేయాలి. ఎవరైతే చట్టములో మార్పుతీసుకుని రావాలో (ఏం.ఎల్.ఎ. లు లేదా ఏం.పి. లు) వారె అన్యాయానికి దారి చూపెడుతున్నారు. ప్రజలు చైతన్యవంతులు అయినప్పుడే ఈ అన్యాయము పోయి న్యాయం వస్తుంది.




*"రామారావు జబ్బు తిరగబెట్టిందట. ఫీజు రిఫండ్ చేయ్యమంటున్నా డు"*

[3] http://www.ifpri.org/sites/default/files/publications/ghi11.pdf)

## విధి లిఖితం

**కామేశ్వరీ భమిడిపాటి**

విధాత వ్రాతకు విరుగు డు లేదు,
విరించి సృష్టికి తిరుగు లేదు.
వాగ్దేవి వాణికి సార్థకతే కాని వ్యర్థత లేదు,
పరికించి చూస్తే పూజా పునస్కారాలు
ప్రార్థన, నమస్కారాలు, వాంఛా పూరిత,
వేడికోలులే గాని సకలం వాణీ విరించిల
ఇచ్ఛాపూర్వకమే నడచు

మహా తపస్సంపన్న ఋషి వరేణ్య
శాప, వరప్రధాన విధానములు,
పతివ్రతాంగ నా మహాత్త్యములు,
మహా మహుల చారిత్రిక పైనములు,
సరస్వతీ సృ ష్టి కర్తల సమైక్య విధి లిఖిత,
వ్యూహ రచనా చాతుర్యమే గాని,
మరి వేరొండు కానేరదేమో

మహా భారత, భాగవత, రామాయణ
మహా కావ్యములందయినా
వర్తమాన, భూత, భవిష్యత్తుల నైనా
శారదాదేవీ, పద్మ భవుల విచిత్ర వినోద
విధి లిఖిత హేలావిలాసమేమో.

---

## రెక్కలు తెగిన పక్షి స్త్రీ

**దూపాటి శేషుకుమారాచార్యులు, హైదరాబాదు**

అమ్మ పిలుపు వినపడదు
ఆడపిల్లని తెలిసి అమ్మేస్తే
ఓదార్చే వారెవరు?
నీకు దిక్కెవరు?
మమతల ఊయల లేదు
ప్రేమగ పలుకరింపు లేదు

చిరిగిన పరికిణి తోటి
చెదిరిన జుట్టుతోటి
ఓమూల ఏడుస్తూ చిన్నారి!
కన్నవారికి భారమై నిల్వలేదు
కఠిన పదాల జోలపాట
పనిచేయలేదని వీపుమీద మోత

బ్రతుకు భారమై జీవిస్తున్న
చిరునవ్వు చిందిస్తూ
ఆడపిల్లగ ఒంటరిగ నిలచిపోయె
ఓరచూపుల తో
ఆకలిగొన్న పులులుఎన్నో
సొంత అమ్మనాన్నలున్నా
రెక్కలు తెగిన పక్షివి

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

## ఆశించని అవకాశం

శ్యామలాదేవి దశిక, No. Brunswick, NJ

ఏడ్నర్ధం కిందట నా "అమెరికా ఇల్లాలి ముచ్చట్లు" పుస్తకం రిలీజ్ అయిన సందర్భంలో అక్కడ వున్న వంశీ రామరాజు గారు నన్ను అభినందిస్తూ "మీరు ఇండియా వచ్చినప్పుడు ఈ పుస్తకాన్ని అక్కడ కూడా రిలీజ్ చేద్దాం" అని అన్నారు. ఆయన సహృదయకు మురిసిపోయినా, ఏదో మాటవరసకు అన్నారనుకొని అలాగే అన్నాను. ఆ తర్వాత రెండోసారి కలిసినప్పుడు మీరు హైదరాబాద్ ఎప్పుడు వస్తున్నారు? అంటూ మళ్ళీ అడిగారు. అప్పుడు నేను "నేను రాసినవన్నీ ఇక్కడి సంగతులు, అక్కడ వాళ్లకు ఏం నచ్చుతాయి" అంటూ నాన్చేసాను. రామరాజు గారు "అయ్యో అలా అనకండి ఇప్పుడు అమెరికాకు ఇండియాకు దూరం తగ్గిపోయింది. అసలు అమెరికా కబుర్లు ఇండియా వాళ్ళకే ఇంటరెస్టు" అంటూ మళ్ళీ ఆయన విజిటింగ్ కార్డు ఇచ్చారు.

ఈ మధ్యనే ఇండియా వెళ్ళిన నేను ఇప్పుడిప్పుడే గ్యారంటీగా వెళ్లనని, నేను మళ్ళీ వెళ్ళే నాటికీ నా పుస్తకం ఖచ్చితంగా పాత చింతకాయ పచ్చడి అయిపోతుందనుకొని, అలాగే తప్పకుండా ఫోన్ చేస్తానని తప్పించుకున్నాను. ఇలా రామరాజు గారు నాతో అన్నప్పుడల్లా అదృష్టవశాత్తు మావారు పక్కన లేరు. ఈ ముక్కగాని ఆయన చెవిన పడిందంటే ఇక నా పని ఫినిష్. నా .. పుస్తకం .. ఆవిష్కరణ .... ఇండియాలో .... అందులోనూ హైదరాబాద్ ...... ఫంక్షన్ ..... మావారి ప్లాన్ల కు పట్టపగ్గాలు వుండవు. ఇంక అక్కడ నుంచీ తను నాకిచ్చే అడ్వైజ్లు, ఆడ్డర్లు, ఎలా మాట్లాడాలో ఏం మాట్లాడాలో ఎలా ప్రిపేర్ అవ్వాలో .... అమ్మో ఈ తతంగం అంతా ఒకసారి అయింది. స్టేజీ ఎక్కటం అంటే చలి జ్వరం వచ్చినట్లు వణికి పోయే నాకు ... మాట్లాడటం అంటే భయపడే నాకు అందులో ఇండియాలో నా వల్ల కాదు.

"నువ్వూ- మామయ్య తప్పకుండా నా పెళ్ళికి రావాలి అన్న" నా మేనకోడలి కోసం అనుకోకుండా ఇండియా ప్రయాణం పెట్టుకోవాల్సి వచ్చింది. రేపు ప్రయాణం అనగా మా వారు వున్నట్టుండి వంశీ రామరాజు గారి నెంబరు ఇవ్వు ఓసారి అన్నారు. వెంటనే నా గుండెలు దడ.. దడ... కొట్టుకోవటం మొదలు పెట్టాయి. ఆ చప్పుడు మా వారికి వినిపించకుండా ఇప్పుడు ఆయన నెంబరు ఎందుకు? అని వీలైనంత అమాయకంగా మొహం పెట్టి అడిగా. ఎందుకేవిటీ ఆయన హైదరాబాద్ వచ్చినప్పుడు కలవమని ఎన్నోసార్లు పిలిచారు కిందటి సారి మనకు కుదరలేదు ఈ సారైనా వెళ్ళాలి అన్నారు. ఈయన నిజంగా రామరాజు గార్ని, వేగేశ్న లో పెరుగుతున్న పిల్లల్ని చూడాలని అడుగుతున్నరా లేక నా పుస్తకం మనసులో పెట్టుకుని అడుగుతున్నారా అని పెద్ద సందేహం తో మావారి వంక అనుమానంగా చూసా!

ఎందుకైనా మంచిదని ముందర కాళ్ళకు బంధం అన్నట్టు ఎక్కడుందో వెతకాలి అని ఓ చిన్న అబద్ధం ఆడేసి ..... నాకు బోలెడు పనులున్నాయి .. అంటూ విసుగు ప్రదర్శించా!

చిన్నప్పుడు ప్రతి ఏడు నేను గట్టేక్కుతానా లేదా అని టెన్షన్ పడే నాన్నగారు నన్ను చూడగానే పరీక్ష ఎలా రాసావు? అని అడిగేవారు. నేను బాగానే రాసాను అన్నా, ఏది ప్రశ్నా పత్రం తీసుకురా అనేవారు. నేను వెంటనే కొచ్చెన్ పేపర్ పోయిందనో, మా మాస్టారు తీసేసుకున్నారనో, వస్తుంటే దోవలో శ్రీలక్ష్మి వాళ్ళ అన్నయ్య అడిగాడనో ఏదో ఒక అబద్ధం ఆడేదాన్ని! మా నాన్నగారి లాగే ఈయన కూడా నీ మాట నమ్మొచ్చా అనే అనుమానం మొహంమీద చూపించినా పైకి ఏమి అనకుండా రక్షించారు!

ఇండియా వెళ్ళిన మొదటి వారం అంతా పెళ్ళి హడావిడితో సరిపోయింది. పెళ్ళి బడలిక తీరకుండానే మావారు రేపే మనం హైదరాబాద్ వెళ్తున్నాం అన్నారు. సరే తప్పేదేముందని సర్దుకోటం మొదలు పెట్టా. వున్న నాలుగు రోజుల్లో అన్ని వూళ్ళు చుట్టబెట్టి అందర్ని చూసాం అని అనిపించుకోటం మావారికి అనాదిగా వస్తున్న అలవాటు. రైలెక్కగానే మిగిలి పోయిన జెట్ లాగ్, ప్లస్ పెళ్ళి బడలిక తీర్చేసుకోడానికి నేను రెడీ అవుతుంటే మావారు ఇప్పుడు నిద్రేమిటి నీమొహం చక్కగా కబుర్లు చెప్పుకుందాం, హైదరాబాద్ లో వుండే నాలుగు రోజుల్లో ఏంచెయ్యాలో ప్లాన్ వేసుకోవద్దూ అంటూ అమెరికాలోనే కొని తెచ్చుకున్న పాడ్ - పెన్నుతో రెడీ అయ్యారు. తను అనుకున్నది ఆరు నూరయినా చేసితీరే మనిషిని పెళ్ళి చేసుకున్నాక ఎన్ననుకుంటే ఏం లాభం అని మనసులోనే చెంపదెబ్బ వేసుకుని సరే చెప్పండి అన్నా.

ఓ అరగంట సేపు చూడాల్సిన వాళ్ళను, వెళ్ళాల్సిన షాపుల్ని, చెయ్యాల్సిన పనులు చెప్పి, ఏమైనా ముందు రామరాజు గార్ని పిలిచి ఆయనతో మాట్లాడిన తర్వాత మన ప్లాన్ ఫైనలైజ్ చేద్దాం అని, నిజమే కాసేపు నడుం వాలిస్తే బానేవుంటుంది ..... అంటూ నేను చక్కగా అమర్చుకున్న పక్కమీద ఒరగటం మొదలు పెట్టారు. "రామరాజు గారు" అన్న మాట వినగానే, వెంటనే నా అనుమానం పడగ విప్పింది. ఆయన నెంబరు మీ కెక్కడిదీ అంటూ ప్రశ్నించాను. చిట్టెన్ రాజు గారికి ఈ మెయిల్ పంపించాను ఆయన సంగతి తెలుసుగా వెంటనే ఇచ్చారు అంటూ నిద్రలోకి జారుకున్నారు.

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45 AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

హోటల్ లో చెక్ ఇన్ చేసి రూములో సెటిల్ అవగానే మావారు, వంశీ రామ రాజు గారికి ఫోన్ చెయ్యటం, మర్నాడు ఉదయమే మేము వేగేశ్న సంస్థలో ఆయన్ను కలవడానికి ప్లాను ఫిక్స్ అయిపోవటం జరిగింది. మావారి తీరు చూస్తుంటే నిజంగానే రామరాజుగారిని, అక్కడి పిల్లల్ని చూడటానికే అని తెలిసి అమ్మయ్య అని వూపిరి తీసుకున్నాను. ఆ మర్నాడు మేము ఊరికి దూరంగా చక్కని ప్రశాంత వాతావరణంలో ఉన్న వేగేస్నా ఇన్స్టిట్యూషన్ ని, అందులో చక్కగా పెరుగుతున్న పిల్లల్ని చూసి చాలా ఆనందించాం. రామరాజు గారు వాళ్ళను మాకు పరిచయం చేస్తూ, వాళ్ళు ఇక్కడికి వచ్చినప్పుడు ఎలా వున్నారో ఇప్పుడు ఎలా వున్నారో వివరిస్తూ, ప్రతి ఒక్కరిలో వున్న టాలెంట్ గురించి ఓ కన్న తండ్రి చెప్పినంత గర్వంగా చెప్తుంటే మాకు ఆశ్చర్యం వేసింది. పిల్లలు మాకు వినిపించిన పాటలు, వేసిన బొమ్మలు, చేసిన వస్తువులు చూసాక ఆయన చెప్పిన దాంట్లో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలిసింది. అక్కడ ఉన్న నాలుగంటలు ఎలా గడిచి పోయాయో మాకే తెలియలేదు. ఇంత టైము మాతో గడిపిన రామరాజు గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ మళ్ళి యూ ఎస్ లో కలుద్దామని సెలవు తీసుకుని బయటకు రాబోతుండగా మీరు ఎప్పుడు తిరిగి వెళ్ళటం? అంటూ నా వైపు చూసి అడిగారు. పై ఆదివారం అని నేను చెప్పగానే ఆయన మొహం కాస్త నిరుత్సాహంగా పెట్టి "అయ్యో ప్రతి నెలా ఆ ఆదివారమే మా సాహితి సదస్సు జరుగుతుంది టూ ... బాడ్ .... మీరు అదే రోజు వెళ్తున్నారే" అని అన్నారు. నేను మనసులో ఈ క్లాష్ ఏదో నా కోసమే వచ్చిందనుకొని సంతోషపడుతూ పైకి నేను కూడా "అయ్యో" అలాగా అన్నాను. నేను మావారి వైపు చూస్తూ మనకి మళ్ళీ ఆలస్యం అయిపోతుంది బయలుదేరుదామా అని అనడం, అప్పటికే సెల్ ఫోన్ లో నెంబర్లు నొక్కుకుంటున్న రామరాజుగారు చెయ్యి వూపడంతో మేము కారు వున్న చోటికి నడవడం మొదలుపెట్టాం. మేము కారు డోరు తీసి లోపలికి కూర్చోబోతుండగా రామరాజుగారు మా దగ్గిరకు గబగబా నడుచుకుంటూ వచ్చి " శ్యామల గారు మా సదస్సు శనివారంకు మార్చుకోటానికి వీలవుతుందేమో చూస్తున్నాను అలా అయితే ఆ రోజు మీ పుస్తక ఆవిష్కరణ చెయ్యచ్చు. మీరు ఇద్దరూ ఈ రోజు సాయంకాలం త్యాగరాయగాన సభలో నారాయణ రెడ్డి గారి సినీ గీత రచన స్వర్ణోత్సవ కార్యక్రమానికి రండి. పాటల కార్యక్రమం నాలుగింటికే మొదలవుతుంది, కానీ మీరు ఆరింటికి వస్తే చాలు. అక్కడ అన్నీ మాట్లాడుకుందాం" అంటూ ఇన్విటేషన్ ఇచ్చారు. నేను మాకు వీలవదేమో అనే లోపే నా వైపు చూసి నవ్వుతూ "సీ యూ ఇంద ఈవినింగ్ " అంటూ మళ్ళీ సెల్ ఫోన్ చెవి దగ్గర పెట్టుకున్నారు! మావారు ఇన్విటేషన్ చదువుతూ చాలా

ఉత్సాహంగా  మనం ఎప్పుడు ఇండియాలో ఏ ప్రోగ్రాం  చూడలేదు వెళ్దామొయి అంటూ మొదలుపెట్టారు! నాకూ వెళ్ళాలని  వున్నా "ఎలా వెళ్తాం మీ అన్నయ్యగారింటికి ఈ సాయంకాలం వెళ్ళాలని మర్చిపోయారా?" మనకోసం అని వాళ్ళు ప్రత్యేకంగా గెట్ టు గెదర్ కూడా అరేంజ్ చేస్తున్నారు అన్నాను.  మా వారు నిజమే ఎలా  అంటూ ఒక్క క్షణం  దిగాలుగా మొహం పెట్టి, వెంటనే అన్నయ్యను అడుగుతా వుండు అందరూ ఎన్నింటికి వస్తున్నారో,  ఎనిమిదింటి కల్లా ప్రోగ్రాం అయిపోతుంది కదా అంటూనే ఫోన్ చెయ్యడం ఆయన అందరూ ఏడున్నర తర్వాతే వస్తారని ప్రోగ్రాం కు వెళ్ళమనటం ఈయన థాంక్యూ థాంక్యూ .... అంటూ ఫోన్ పెట్టేయడం జరిగిపోయింది.

సాయంకాలం ఆరింటికి ఇద్దరం ముస్తాబై  ప్రోగ్రాం జరుగుతున్న చోటుకు వెళ్ళాం. హాలు లోపలికి వెళ్ళి ఎక్కడ సీట్లు  కనిపిస్తే  అక్కడ కూర్చుందాం అని ఓ పక్కగా నిలబడి చూసాం కానీ  మాకు ఎక్కడా ఖాళీలు కనబడలా. నేను అలా నుంచునే ప్రోగ్రాం చూస్తుంటే,  మావారు "ఒక్కసారి రామరాజు గారికి కనిపించి " హలో" చెప్పి తర్వాత సీట్లకోసం వెదుకుదాం" అన్నారు.

సరే అని ఇద్దరం నెమ్మదిగా బయటకు వచ్చి హాలుకు ముందు వున్న డోర్ లోనుంచి కాస్త భయంగా సందేహంగా  లోపలికి అడుగు పెట్టాం. ముందు వరసలో అటువైపు  చివరగా కూర్చుని వున్న రామరాజు గారు మమ్మల్ని చూడగానే లేచి మా వైపు వస్తూ రండి రండి అని అంటూ వుండగానే ఆయన్ని స్టేజి పైన వున్న ఎవరో పిలవటంతో మా వైపు తిరిగి ఇప్పుడే వస్తాను కూర్చోండి అంటూ మాయమయ్యారు! మేము ఇద్దరం అమ్మయ్య అనుకొని కూర్చోటానికి ఇటు తిరగ్గానే "దశిక రామకృష్ణారావు - దశిక శ్యామలాదేవి" అని రెండు కుర్చీలకు అందంగా అమర్చిన మా పేర్లను చూసి ఆశ్చర్యంతో వుబ్బి తబ్బిబ్బై పోయాం! మావారు వెంటనే నా బుజం మీద గిచ్చి ఇవి మనకోసం రిజర్వ్ చేసారోయ్ ఇంకా నయం ఆ వెనక ఎక్కడో చతికిల పడ్డాం కాదు కూర్చోకూర్చో అంటూ తోసారు!

ఆ కుర్చీల్లో కూర్చున్న మేము ఇద్దరం కొత్తగా పెళ్ళయిన వాళ్ళ లాగా వెలిగిపోతూ, ఆనందంగా గుసగుస లాడుకుంటూ వుంటే ఉన్నట్టుండి మా పేర్లు వినిపించాయి. స్టేజి మీద వున్న మణిశాస్త్రి గారు అమెరికాలో న్యూజెర్సీ నుంచి ఫలానా వాళ్ళు ఈ నాటి కార్యక్రమానికి అతిధులుగా వచ్చారని అనౌన్స్ చెయ్యడం, అందరూ చప్పట్లు కొట్టడం మేము అప్రయత్నంగా నిలబడి అందరికీ నమస్కారాలు చెప్పడం ఓ ఫ్లాష్ లా జరిగి పోయింది. మా వారు నా వైపు తిరిగి ఏదీ నన్నోసారి గిచ్చు ఇది కల కాదు కదా అని అంటుంటే  నేను కిసుక్కున నవ్వాను!


ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY.  CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

కాసేపటికి మా మైకం కాస్త తగ్గి మేము స్థిమిత పడి పాటలు వింటూ ఆనందిస్తుంటే వున్నట్టుండి అందరూ లేచి నిలబడ్డారు. ఏమిటా అని చూస్తే ఈ కార్యక్రమం ఎవరికోసం జరుగుతోందో ఆ ప్రముఖ వ్యక్తి డా. సి. నారాయణ రెడ్డి గారు వస్తున్నారు. ఆయన కూర్చున్న తరువాత అందరూ వచ్చి నమస్కారములు చెప్పుకున్నట్టే మేము వెళ్ళి ఆయనకు నమస్కారం చేసాం. "ఏమ్మా మీరు న్యూజెర్సీలో ఎక్కడ వుంటారు?" అంటూ ప్రేమగా పలకరించారు. ఇంతలోనే గాయకుడు రామకృష్ణ గారు ఆ తర్వాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి గారు, తమ్మారెడ్డి భరద్వాజ గారు, కోటి గారు వచ్చారు. అందరినీ వంశీ దంపతులు సాదరంగా ఆహ్వానించి ఆసనాలు చూపిస్తున్నారు. మేమిద్దరం రెప్పవేస్తే ఎక్కడ ఏం మిస్సయి పోతామో అని మొదటిసారి డిజనీలాండ్ కు వెళ్ళిన పిల్లల్లాగా కళ్ళు ఆర్పకుండా చూసాం!

రామకృష్ణ గారు వస్తూనే స్టేజి వెనక్కి వెళ్ళిపోయారు. స్టేజ్ మీద పాటల జోరు కూడా ఎక్కువైంది. ఇంతలోనే మళ్ళీ కలకలం మొదలైంది ... తల తిప్పి చూద్దును కదా డా. రామానాయుడు గారు నవ్వుతూ నడుచుకుంటూ వస్తున్నారు. అప్పటికే వున్న సీట్లన్నీ నిండిపోవటంతో నా గుండె వేగంగా కొట్టుకోటం మొదలు పెట్టింది. ఇంత హడావిడిలో కూడా నేను గమనించింది ఏమిటంటే, ఈ ముందు వరుసలో వున్న వాళ్ళందరూ ముఖ్యులే అయినా అసలైన వాళ్ళు రాగానే అవసరాన్ని పట్టి తమ సీట్లని త్యాగం చెయ్యడం. ఇప్పుడు రామానాయుడు గారు వస్తున్నారు నా సీటు ఇవ్వక తప్పదు. పైనున్న శ్యామల, లేచి సీటు ఖాళీ చేయ్యమంటున్నా ..... లోపల శ్యామల మాత్రం "కదలకు జన్మకో శివరాత్రి ఇటువంటి అవకాశం మళ్ళీ నీకు వస్తుందా?" అని అరుస్తోంది! ఏం చెయ్యాలో తోచని అయోమయ పరిస్థితి!

రామానాయుడు గారు ఇటే వస్తున్నారు ఎలా ... ఎలా.... అనుకుంటుంటే ఆయన రావడం నా పక్కన కూర్చోడం, రామరాజు గారు నన్ను పరిచయడం చెయ్యడం, ఆయన నాకు హలో చెప్పడం జరిగి పోయింది. మిరికల్ అంటే ఇదే కాబోలు అనుకుని నా సీటు నాకు దక్కినందుకు సంబరపడి పోతూ సుధ గారికి మనసులోనే ధన్యవాదాలు తెలుపుకున్నాను!

ఇక నా సీటుకు డోఖా లేదని తెలిసి హాయిగా రిలాక్స్ అవుతూ ప్రోగ్రాం ఎంజాయ్ చేద్దాం అనుకుని అంతలోనే రామానాయుడు గారు పక్కనే వున్నారని గుర్తోచ్చి కాస్త ఠీవిగా కూర్చోటానికి ట్రై చేసాను!!

స్టేజి మీద కార్యక్రమాన్ని అద్భుతంగా నడిపిస్తున్న ఎస్.వీ. రామారావుగారు వచ్చిన ఈ ప్రముఖులందరికి డా. నారాయణ రెడ్డి గారితో ఉన్న అనుభంధాన్ని అందంగా వివరిస్తూ ఒక్కొక్కరిని వేదిక మీదకు ఆహ్వానించారు. కనులకు ఇంపుగా వున్న ఆ దృశ్యాన్ని చూస్తూ, అందరితో పాటు మేము సంతోషంగా చప్పట్లు కొడుతున్నాం. ఇంతలో "అమెరికా నుంచి వచ్చిన రచయిత్రి శ్రీమతి. శ్యామలాదేవి" ..... అంటూ అచ్చంగా నా పేరు వినిపించింది! మయసభలో ధుర్యోధనుడికి మల్లే ఈ త్యాగరాయగాన సభలో అడుగు పెట్టినప్పటినుంచి తెరలు తెరలుగా కమ్ముకొస్తున్న ఈ మైకంలో ఇది నిజమో కలో తేల్చుకోలేక అలాగే నిలబడి పోయాను. నాకంటే ముందుగా తేరుకున్న మావారు నా బుజంమీద చెయ్యేసి "లక్కీ గర్ల్" అని రాసుకున్నవుగా అలాగే జరుగుతోంది వెళ్ళు ... ఎంజాయ్ అంటూ ముందుకు తోసారు!

ఐదేళ్ళగా తెలుగు చానల్స్ చూస్తూ, అప్పడప్పుడు స్పెషల్ ప్రోగ్రామ్స్ లో కనిపించే తమ్మారెడ్డి భరద్వాజ గార్ని చూసినప్పుడల్లా ఈయన ఎంత సింపుల్ గా వుంటారో అనుకునే నేను ... ఆరోజు వేదికమీద ఆయన ప్రక్కనే కూర్చుని అందరి వుపన్యాసాలు వింటూ, ఆతర్వాత నారాయణ రెడ్డిగారి చేతులమీదగా ఆత్మీయ పురస్కారాన్ని అందుకున్న నేను నిజంగా లక్కీ గర్ల్ నే !

ఎవరో ముక్కు మొహం తెలియని వాళ్ళు దగ్గరకొచ్చి "మీ పుస్తకం మేము చదివామండీ.... మిమ్మల్ని ఇవ్వాళ చూడ్డం చాలా సంతోషంగా ఉందండీ" అంటుంటే నా కళ్ళల్లోకి నీళ్ళు వచ్చాయి. ప్రోగ్రాం అయిన తర్వాత, మాతో బయటకు కారు దాకా వచ్చిన రామరాజు గారు, మేము కారులో కూర్చోబోతుండగా "శ్యామలగారు, మా వెన్నల సాహితీ సదస్సును శనివారానికి మార్చేసాం మీ పుస్తకాన్ని ఆరోజు రిలీజ్ చేస్తాం. సుధ రేపు మీకు డీటైల్స్ ఇస్తుంది" అని అనగానే అంతవరకూ గాల్లో తేలిపోతున్న నేను తెప్పరిల్లి "ఈ కాస్త టైములో మీకు ఎందుకీ శ్రమ" అని నా స్టైల్ లో నేను నసుగుతుంటే ... ఆయన "ఏమి శ్రమ లేదు, గుడ్ నైట్ ఐ విల్ సీ యూ ఆన్ మార్చ్ థర్డ్" అంటూ హడావిడిగా వెళ్ళి పోయారు. మా వారు వెంటనే "ఆయన అంత చక్కగా నిన్ను ప్రోత్సహిస్తుంటే ఆ సనుగుడేమిటి?" అంటూ కసురుకున్నారు. నేను అది నిజమే, కానీ పుస్తక ఆవిష్కరణ అంటే స్టేజ్ ఎక్కాలి ..... మాట్లాడాలి ..... నా భయం సంగతి మీకు తెలుసుగా అంటూ అసలు కారణం బయట పెట్టాను. అయితే ఏమిటట .. స్టేజ్ ఎక్కి నీ పుస్తకం గురించి నాలుగు మాటలు మాట్లడలేవా? ఏదో మొదటి సారి అంటే అర్ధముంది ఇంకా భయం అంటే ఎవరన్నా నవ్వుతారు అంటూ వాళ్ళ అన్నయ్య ఇల్లు చేరేదాకా నన్ను వాయించారు.

మావారు ఫ్లైట్ ఎక్కగానే నేను అమ్మా-నాన్నల దగ్గిర ఓ వారం రోజులు వుండటానికి గుంటూరు వెళ్ళిపోయాను. నేను చేరిన రెండో రోజే స్పెషల్ డెలివరిలో వచ్చిన ఇన్విటేషన్ కార్డ్స్ చూసుకుని నాలో నేనే మురిసిపోయాను. నారాయణ రెడ్డి గారు ముఖ్య అతిధి, ఆవిష్కర్త .... మాట్లాడటమే వృత్తి - ప్రవృత్తి గా పెట్టుకుని ఎంతో పేరు తెచ్చుకున్న

డా. మృణాలిని సభాధ్యక్షురాలు ... ఏ విషయమైనా సున్నితంగా చక్కగా రాయగల రచయిత్రి - జర్నలిస్టు జే. శ్యామల తో పాటు .... నేటినిజం వార పత్రిక సంపాదకులు బైస దేవదాస్ గారు ... కళావెంకట దీక్షితులు గారు విశిష్ట అతిధులు. వెంటనే "నా భయం" నేనూ పెద్ద అతిధిగా వస్తున్నాను గుర్తుంచుకో అంది! అమ్మో ఆలస్యం చెయ్యకుండా స్పీచ్ కి ప్రిపేర్ అవ్వాలి. సభలో ఏం మాట్లాడితే బావుంటుంది అని ఆలోచించడం మొదలుపెట్టాను.

సర్దుకునే నెపంతో రూములోనే ఎక్కువసేపు వుండిపోయి ప్రాక్టీస్ మొదలు పెట్టాను. ఒక్కొక్కసారి బెడ్ మీద కూర్చుని నాలో నేను ఏదో మాట్లాడుకోవడం, భోజనానికి కూర్చుని తినకుండా ఏదో ఆలోచిస్తున్న నన్నుచూసి అమ్మ ఒంట్లో కులాసాగా వుందా? .. ఇంటిమీద బెంగగానీ పెట్టుకున్నావా ... అంటూ ఆదుర్దాగా అడగటం మొదలుపెట్టింది. అమ్మను అనవసరంగా కంగారు పెడుతున్నానని తెలుసుకుని, రైల్లో ఐదు గంటలు ఒక్కదాన్నే ప్రయాణం చెయ్యాలి ఆ టైము వాడుకుంటే సరి అని సర్ది చెప్పుకున్నాను.

మర్నాడు రైలెక్కాను. మొదటగా అందర్నీ సరిగ్గా అడ్రస్ చేసి నమస్కారాలు చెప్పాలి గాబట్టి ముందు దానిసంగతి చూద్దాం అనుకుని, గౌరవనీయులు .... గారే ... గారే ... సరస్వతీపుత్రులు .. సాంబార్ .. సాంబార్ ... ఇడ్లీ ... గొప్ప కవీ ... కాఫీ .. టీ .. వడ ... వాటార్ .. అంటూ అమ్మేవాళ్ళ హడావిడి తో, సెల్ ఫోన్ల మోతతో అక్కడే ఆగిపోయాను. ఇంక హోటల్ రూము కెళ్ళాక చూసుకోవచ్చు లే అని హాయిగా మాగజైన్ చదువుకున్నా. హైదరాబాద్ చేరాక హడావిడి మొదలు ... పికప్ చేసుకోవాల్సినవి .... కొనాల్సినవి ... వెళ్ళాల్సిన ఇళ్ళు .... ఇంక నిజంగానే గాబరా మొదలైంది. ఇంతవరకు ఏమి ప్రిపేర్ అవలేదు, రేపే ఈ ఫంక్షన్ ఎలాగురా బాబూ అని జుట్టు పీక్కోటం మొదలు పెట్టాను.

ఆ మర్నాడు ఉదయం పని మీద కార్లో తిరుగుతున్నప్పుడు ప్రాక్టీస్ చెయ్యటం మొదలు పెట్టా. కాసేపయ్యాక నాలో నేను గొణుక్కోడం చూసి మా డ్రైవర్ మొదట "మేడం జర పెద్దగ సెప్పున్ డ్రీ" అని, ఆ తర్వాత నా వైపు అదోలా చూడ్డం మొదలెట్టాడు. ఇంకాసేపుంటే ఇదేదో "మెంటల్ కేస్" అనుకుని ఏ పిచ్చాసుపత్రి ముందో కారు ఆపుతాడని అని భయంతో మానేసాను. ఆ రోజు మధ్యాహ్నం రెండింటికి రూముకు చేరుకున్న నేను, కిందికి వెళ్ళే ఓపిక లేక రూం సర్వీస్ ఆర్డర్ చేసుకున్నా. ఫుడ్డు కోసం వెయిట్ చేస్తూ చెప్పాలనుకొన్న పాయింట్స్ గుర్తుచేసుకుంటూ రాసుకోడం మొదలు పెట్టాను. ఐదు నిముషాలు అయిందో లేదో ఇంతలో ఫోన్ మోగింది. "హలో" అనగానే అవతలి వైపు నుంచి "మేడం నేను కళ్యాణిని .. మీ బట్టలు రడీ అయినాయి. ఈవినింగ్ పికప్ చేసుకుంటారా? రేపు నేను ఉండను, మై సన్ బర్తడే యు నో ... నేను వెంటనే "అయాం లీవింగ్ రైట్ నవ్" అంటూ డ్రైవర్ ని పిలిచి గబగబ రూం లాక్ చేసి బయటకొచ్చాను.


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

మేము వెళ్ళాల్సిన దోవలో అందరూ జెండాలు పట్టుకుని అరవటం చూసి మా డ్రైవరు చుట్టూ తిప్పి పావుగంటను కాస్తా ముప్పావు గంట చేసాడు. నన్ను చూడగానే కళ్యాణి రండి మేడం కాఫీ .. టీ .. అంటూ నేను ఏమి వద్దు అనేలోపే కప్పు చాయి తీసుకురా అని అక్కడ వున్న పనమ్మాయికి చెప్పింది. నేను బట్టలు రెడీ గా వున్నాయా అని అడగగానే "ఎస్ మేడం" అంటూ బట్టలన్నీ తెచ్చి ఒక్కొక్కటే తీసి చూపిస్తూ ఆ డిజైన్ ఎందుకు పెట్టిందో, ఆ కలర్ ఎందుకు యాడ్ చేసిందో .... నెక్ లైన్ ఎలా డిఫరెంట్ గా పెట్టిందో వివరించి చెప్పటం మొదలు పెట్టింది! ఫర్ యువర్ గ్రాండ్ డాటర్, ఐ గేవ్ ఎ స్పెషల్ టచ్ .. షి విల్ లుక్ వెరీ క్యూట్ నో ... అంటూ నో .. యూ లైక్ ఇట్ మేడం అంటూ అడగటం మొదలు పెట్టింది. అసలే ఓ పక్క ఆలస్యం అయిపోతుంటే ఈ అమ్మాయి తీరి కూర్చుని నా టైము తినేస్తోందే అని నేను గబగబా అన్నింటికీ యా .. యా .. అంటూ .. వెరీ నైస్ అంటూ హోల్ సేల్ లో చెప్పటం మొదలు పెట్టాను. అయినా ఇవన్నీ వేసుకునేది నేను కాదు, నచ్చాల్సింది నాకు కాదు.

"నువ్వు అమ్మమ్మలా కుట్టించుకుంటూ నాకూ అలాగే కుట్టిస్తున్నావు" అని నా కూతురు ఈ మధ్య కంప్లైంట్ చేస్తుంటే, రికమండేషన్ లెటర్ తీసుకుని ఈ అమ్మాయి దగ్గరకు రావాల్సి వచ్చింది. ఆ తర్వాత అవన్నీ నెమ్మదిగా మడతలు పెడుతూ నన్ను టీ తాగమని బలవంతం చేస్తూ యూ ఎస్ లో ఎక్కడుంటారు ఏమిచేస్తుంటారు .. మేడం ఐ కెన్ స్టిచ్ఎ బ్యూటిఫుల్ సూట్ ఫర్ యూ ... అంటుంటే ఆ అమ్మాయి చేతిలోనుంచి బ్యాగు లాగేసుకుని బయటపడ్డాను.

నన్ను చూసీ చూడటంతో డ్రైవరు "ఏందీ మేడం ఇయ్యాల యాడకో మీటింగ్ కి ఎల్లాలన్నారు, ఈడనే ఇంత సేపు జేసిండ్రు" అంటూ మొదలు పెట్టాడు. ఎండలో పొద్దుటి నుంచీ తిరుగుతూ లంచ్ కూడా తినక పోవడంతో సాయంకాలం సభలో తిరగాల్సిన కళ్ళు ఇప్పుడే తిరగటం మొదలు పెట్టాయి! పైనుంచి ఈ యాదగిరి వాయింపు ఒకటి. వీడి మాటలతో వేదికమీద నాలుగు ముక్కలు మాట్లడగాలనా లేదా అన్న భయం బదులు అసలు టైముకు అక్కడ వుండగలనా లేదా అన్న భయం పట్టుకుంది!

హోటల్ ఆవరణలోకి కారు తిప్పుతూనే యాదగిరి "జల్దీ రావాల్న్ మేడం! టైము లేకుండే" అంటూ గౌరవంగా వార్నింగ్ ఇచ్చాడు. గబగబా ఇన్ని చన్నీళ్ళు మొహాన కొట్టుకుని హడావిడిగా తయారై కారెక్కాను. నన్ను ఎలాగైనా టైముకు అక్కడికి తీసికెళ్ళాలన్న ఆదుర్దాలో అందరినీ గుద్దినంత పనిచేసి మొత్తానికి ముందుగానే త్యాగరాయగానసభకు చేర్చాడు. కారు దిగి నెమ్మదిగా లోపలికెళ్ళా. ఎదురుకుండా గుమ్మానికి తోరణాలు అవీ కట్టి బెలూన్స్ తో ఆర్భాటంగా అలంకరిస్తున్నారు. అమ్మో సాహితి సదస్సుకు ఇంత హడావిడి చేస్తున్నారే అని మనసులో ఆశ్చర్యపోయి ఎంతైనా ఇండియా కదా అని నాకు నేనే సమాధానం చెప్పుకున్నా.

లోపలకు వెళ్ళబోతూ పెద్ద పువ్వుల గుత్తి పైన అలంకరిస్తున్న అతన్ని "బాబూ సాహితీ సదస్సు ఇక్కడే కదా అని?" మాటవరసకు అడిగా. అతను చేస్తున్న పని ఆపకుండానే "అదేంది మల్ల" అన్నాడు. కంగుతిన్న నేను అదే బాబూ పుస్తకాల గురించి .. మీటింగ్ .. ఈ రోజు ఇక్కడ ... వుండాలే అని, కొంపతీసి తప్పు చోటుకు వచ్చానా అని అనుమానం వేసింది. అతను "గదేమో తెల్వదు ఈడ బర్త్ డే పార్టీ కి డెకరేట్ జేస్తున్నం, జర ఆ పక్కకెల్లి అడుగుండ్రి" అనేసి వెళ్ళిపోయాడు.

చేసేది లేక బయటికి వచ్చి అతను చెప్పినట్టే ఆ పక్కన ఇంకొక గేటు తీసుకుని లోపలికెళ్ళా. అక్కడ అడుగుదామంటే ఎవ్వరూ లేరు. ఏంచేయాలో తెలీక నెమ్మదిగా డోర్ తెరిచి లోపలికి అడుగు పెట్టా. బయటనుంచి వచ్చానేమో అంతా చీకటిగా అనిపించింది. పరీక్షగా చూసాక దూరంగా చిన్న స్టేజ్, దానిమీద కుర్చీలు, వెనకాల పెద్ద సైజులో నా పుస్తక ఆవిష్కరణ ఆహ్వానం, ఒక్కొక్కటే కనిపించటం మొదలు పెట్టాయి. బతికానురా దేముడా అని అనుకొని ముందు వరుసలో ఓ కుర్చీలో కూలబడి గబగబా వెంట తెచ్చుకున్న మంచినీళ్ళు కాసిని తాగి గట్టిగా వూపిరి పీల్చుకున్నాను. వెంటనే ఆలోచన వచ్చింది ఎవరూ లేని ఈ సమయంలో కొంచెం ప్రాక్టీస్ చేసుకుంటే బావుంటుందని, వెంటనే గౌరవనీయులు .... జ్ఞానపీఠ అవార్డు గ్రహీత పద్మ భూషణ్ ... ఇంతలోనే "హాయ్ శ్యామలా! నువ్వే మాకన్నా ముందు వచ్చేసావే" అంటూ నా ఫ్రెండ్స్ మృణాళిని, శ్యామల, ఆ వెనకాలే రామరాజు గారు, సుధ గారు వచ్చారు. వాళ్ళను చూడంగానే నా ప్రాణం లేచొచ్చింది! చూస్తుండగానే ఒక్కక్కరే రావడం మొదలు పెట్టారు. సుధా, రామరాజు గారు స్టేజ్ మీద ఏవో సర్దుతూ వుంటే, ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న మేము ముగ్గురం ఒకళ్ళ చేతులు ఒకళ్ళు పట్టుకుని కాసేపు కబుర్లు చెప్పుకున్నాం. అత్తగార్లం అందులో ఇద్దరం అమ్మమ్మలం కూడా అయిపోయిన మేము వున్నట్టుండి కాలేజీ అమ్మాయిలం అయిపోయాం! పాత రోజులు గుర్తు చేసుకుంటూ వాళ్లిద్దరితో కలిసి నవ్వుతున్న నాకు, ఆ సమయంలో ఈ కార్యక్రమం నా గురించి అని గాని ... హాలంతా అపరిచితులతో నిండి వుందని కానీ ... సదస్సు చివరలో నేను మాట్లాడాల్సి వుంటుందని గానీ .. దాని తాలూకు భయంగా గాని అనిపించలేదు సరికదా చాలా సంతోషంగా అనిపించింది!

తెన్నేటి సుధ గారి ఆహ్వాన పలుకులతో మొదలైన సభ చివరిదాకా ఎంతో ఆహ్లాదంగా ఆత్మీయంగా ఆనందంగా ముగిసింది. మహనీయులు నారాయణరెడ్డి గారు నా అమెరికా ఇల్లాలి ముచ్చట్ల పుస్తకాన్ని

ఆవిష్కరించటం, నా స్నేహితురాళ్ళు పెద్ద మనసుతో సదస్సులో పాల్గొని నా పుస్తకం గురించి మాట్లాడటం, ఆ తరువాత అందరూ నన్ను అభినందించటం తలచుకుంటే, చిన్నప్పుడు కుండలో కాగిన పాలమీగడ లో చెక్కర వేసుకుని తిన్నంత తియ్యగా అనిపిస్తుంది!! సాహితీ సదస్సు లో నా లాంటి వారికి కూడా సభాభయం వుండక పోవటానికి కారణం ఏమిటో ఈ రెండవ అనుభవం తరువాత నాకు స్పష్టంగా తెలిసొచ్చింది! సాహితీసదస్సులు అమెరికాలో జరిగినా ఇండియాలో జరిగినా, ఆర్భాటాలకు-ఆడంబరాలకు తావు లేకపోవటం వలన. సదస్సుకు అమెరికాలో ఎనిమిది మంది వచ్చినా, ఇండియాలో ఎనభై మంది వచ్చినా, వచ్చిన అందరూ అటెండెన్స్ కోసం కాకుండా సాహిత్యం మీద ఆసక్తితో - ఇష్టంతో వస్తారు కనుక. అమెరికాలో అయినా ఇండియాలో అయినా, సదస్సు జరిగే హాలు లోకి అడుగుపెట్టగానే ఆ "సాహితీ పరిమళం" మన మనస్సుకు తగిలి మనకు ఇంకే విషయాలు గుర్తుకు రావు కనుక. నూవర్క్ ఎయిర్ పోర్ట్ లో మా వారిని చూసిన వెంటనే నేను, నిన్న ఫంక్షన్ బాగా జరిగింది అని చెప్తే, ఫంక్షన్ బాగానే జరుగుతుందని నాకు తెలుసు. నాకు తెలియాల్సింది నీ సంగతి, నువ్వు ఎలా మాట్లాడావు ... ఏం మాట్లాడావు .. ఎంత టైము తీసుకున్నావు ... అయ్య బాబోయ్!!!!!

పుస్తక ఆవిష్కరణ అనగానే నిజంగానే ఆందోళన పడిన నాకు ఓ చక్కని అనుభవాన్ని- ఆనందాన్ని ఇచ్చిన వంశీ దంపతులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ...............

---

## పిత్రు దేవోభవ, పితరుల పండుగ రోజు -తండ్రి ధర్మము?

**రమాకాంతరావు చాకలకొండ**

పల్లవి.
తండ్రి, బిడ్డల మధ్య తియ్యని ప్రేమే,
గుండెలో నింపెడి ఘను డగును తండ్రి! ||తండ్రి||
అనుపల్లవి.
తల్లి, దండ్రుల ఋణము తీర్చ లేమని ఎఱిగి,
పిల్లలు వర్తించ ప్రియ మొందు తండ్రి. ||తండ్రి||
తండ్రి సన్మార్గుడై, తన ధర్మ మెఱిగి,
నిండు హృదయముతో బిడ్డలను పెంచి,
మెండు భావ పూర్ణ మార్గ దర్శకుడై,
అండ దండగ ఉండు అప్తుడే తండ్రి. ||తండ్రి||
విజ్ఞాన ఖనిగ, విద్యల నిధిగ,
సన్మార్గ గామిగ, సహృదయ వ్యక్తిగ,
మన్ననలు పొందుచూ, మంచి మార్గము లోన,
తనయులను నడిపించు, తండ్రియే తండ్రి. ||తండ్రి||
బాల్య మందు బిడ్డ మంచి చెడ్డలు జూచి,
వలపుతో పిలిచెడి వ్యక్తియే తండ్రి! కొమ
రుల వయసుతో, మిత్రుడిగ, మంత్రిగ,
మెలగు నేరే గదా అసలైన తండ్రి! ||తండ్రి||
పుత్ర వాత్సల్యముతో, పద్ధతిగ పెంచి
సత్య, ధర్మ, శాంతి, ప్రేమ మార్గము జూపి,
నిత్యము నీడల, బిడ్డలను కాపాడు,
ఉత్తమ పురుషుడే ఉర్విలో తండ్రి! ||తండ్రి||

---








**Asalatha "Asha" Vikuntam**
Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**
**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

## ఓ పుట్టిన రోజు

- యేలూరిపాటి ఆంజనేయ శర్మ, Bridgewater, NJ

ఓ పుట్టిన రోజు పండుగ. కళకళ లాడే కొత్త బట్టలు తళతళలాడే తళుకుబెళుకులు, గలగల లాడుతూ కబుర్లు, ఆనందంగా సాగిపోతోంది. పుట్టిన రోజు పండుగ ఆనందాన్ని పంచుతూ కేకు ముక్కలు, గడచిన కాలాన్ని మరచిపోతున్నట్లు కొవ్వొత్తులు ఆర్పటం, అందం ఆనందం ఏక కంఠమై లయ బద్ధంగా **హాపీ బర్త్ డే టు యూ** ... పాట సాగి పోయింది. అది ఓ చల్లని సాయంత్రం వేళ. ఉదయం నుండి వీళ్ళేం చేసివుంటారు! అని ఓ ఆలోచన, ఏం చేసి వుండవచ్చు అని ఓ మధనం. పుట్టిన రోజు నాడు ఏం చేయాలో, ఏం చెయ్యకూడదో గుర్తొచ్చి గుంపుగా వచ్చి పడ్డ ఈ అక్షరాలు. పుట్టినరోజునాడు సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలి. అందువల్ల శరీరం, మనస్సు చురుగ్గా ఉంటాయి. కాలకృత్యాల అనంతరం తైలాభ్యంగనం చేయాలి (నూనె రాసుకోవటానికి ముందు నెత్తిన చమురు ఆరంభిస్తూ ముత్తైదువలు చెప్పే అమ్మ కడుపు చల్లగా, అత్త కడుపు చల్లగా, వేగిరం మంచి ముహూర్తాన, మంచి చదువు చదివి, ఉద్యోగిపై , ఇంటి వాడపై .... ఇలా.... ఇలా ఎన్నో ఆకాంక్షలు, ఆశీస్సులు - ఓ చక్కని దృశ్యం). అంటే ఒంటినిండా నూనె రాసుకొని మర్దన చేసికొని నూనె ఇంకేంతవరకు ఉండి, తడి సున్నిపిండి/సెనగపిండి/పెసరపిండి ఒళ్ళంతా పూసుకొని, ఇంకేంత వరకు వుండి మర్దన చేసి, నలుగు పిండితో దిష్టి తీసి (ఇదో తాంత్రికం) దిగతుడిచి పారవేసి, కుంకుడుకాయ కాని సీకాయ గాని పులుసుతో తలంటుకోవాలి. ఇది తైలాభ్యంగనం. ఈ ప్రక్రియలో చర్మం నునుపు తేలుతుంది. చర్మ సౌదర్యం ఇనుమడించి ఒంటికి నిగారింపు వస్తుంది. దృష్టి దోషాలు తగలకుండా హారతులిస్తారు. కొత్తబట్టలు కట్టుకొని తల్లితండ్రులకు, దైవానికి నమస్కరించి కులదేవత లను, జన్మ నక్షత్రాన్ని, ప్రజాపతిని, భానుని, విఘ్నేశ్వరుని, మార్కండేయున్ని, సప్త చిరంజీవులను, షష్ఠ దేవిని పూజించాలి. దధ్యన్నం నివేదన చేయాలి.

ఆయా దేవీ దేవతలనే ఎందుకు పూజించాలి అనేది చాలా వివరణ అవసరమైన విషయం. ప్రస్తుతానికి ఇది చాలు. **"త్రైలోక్యే యాని భూతాని, స్థాకరాణి చరాణి చ | బ్రహ్మ విష్ణు శివై స్సార్ధం, రక్షాం కుర్వంతు తాని యే||"** అని ప్రార్ధించాలి. ముల్లోకాల్లోను ఉన్న కదిలే, కదలని ప్రాణులన్నీ- త్రిమూర్తులతో సహా నన్ను రక్షింతురుగాక అని అర్ధం. ప్రకృతిని, ప్రాణులను కృతజ్ఞతగా చూస్తే అవి మనల్ని రక్షిస్తూ వృద్ధిలోకి తెస్తూనే వుంటాయి. **"సతిలం గుడ సమ్మిశ్రం, అంజల్య ర్ధమితం పయ | మార్కండేయా ద్వరు లబ్ధ్వా, పిబా మ్యాయుర్వవృద్ధయే"** అంటూ ఆ పదార్థాన్ని తాగాలి. నువ్వులతో కలిపిన బెల్లాన్ని, చారెడు పాలను మార్కండేయుని నుండి వరం పొంది, ఆయుస్సును మరింత పెంచుకొనటం కోసం తాగుతున్నాను అని అర్ధం. ఆయుస్సు, ఆరోగ్యం, బలం మొదలగు విషయా ల్లో పై పదార్థాల ప్రత్యేకతలు ప్రత్యేకంగా అధ్యయనం చేసి తెలిసికోదగినంత విశేషాలను కలిగున్నవే.

పుట్టినరోజునాడు చెయ్యకూడని పనులు ఉన్నాయి. గోళ్ళు కత్తిరించుకొన టం, క్షవరం చేసికోవటం, మైధునం, ప్రయాణం, మాంసభక్షణం, కలహం, హింస ఇవన్నీ మానాలి. ఇవన్నీ ప్రమాద కారకాలు, అలసట, అజీర్తి కార కాలు, అనారోగ్య కారకాలు, సత్వం భంద విఘాతకాలు శారీరకంగా మాన సికంగా కూడా. ఆలోచిస్తే మీకే అర్ధం అవుతాయి అంతరార్ధాలన్నీ. విష యం అర్ధమైతే **అక్షరాలు, .. 'అ'క్షరాలే**


# Simhadri M Gupta MD

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

# ప్రవాసాంధ్ర స్త్రీలసాహిత్యము- స్త్రీల రచనలు

(రచయిత్రుల గోష్టి, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్లు, జనవరి 27-29, 2012)

- శ్యామల కల్లూరి

(గత సంచిక తరువాయి)

తర్వాత వీరి మత సంబంధమై నగుర్తింపు. ఏమతానికి చెందినవాళ్ళైనా దానికే పరిమితమైన అలవాట్లు, పూజా ధానాలు మరో గుర్తింపు. స్వస్థలమనేది అన్నిటికంటే ఆఖరున చెప్పినా ముఖ్యమైన మానసిక అనుబంధం ఒక గుర్తింపునిచ్చేదే ఇదిగూడా. ఎక్కడ వుంటే అక్కడే స్వస్థలం అవదు అందరికీ. హోమ్ ఈస్ వేర్ థహార్ట్ ఈస్ అన్నారు, నసీమ్ ఇజేకియల్ అనే ఒక భారతీయాంగ్ల కవి. ఈ దేశానికి చెందుతాడని చెందడని మనం వివిధ రకాలు గా వాదించుకునే సల్మాన్ రష్డి ప్రతి నవలలోను భారతదేశం నేపధ్యంలో వుంటుంది . ఊహాలోకపు మాతృదేశాలు ఇమాజినరీ హోమ్లాండ్స్ అని ఒక అద్భుతమైన ఒక విశ్లేషణాత్మక రచనలో తాము వదిలి వచ్చిన మాతృదేశాలు రచయితల నెలా వెంటాడతాయొ రాస్తూ ఆ మానసిక పదచిత్రాల్ని పగిలిన అద్దాలుగా వర్ణిస్తాడు రష్డీ. ముక్కలన్నీ జాగ్రత్తగా అతికించి జోడించినా అది మునుపుట్లాగా అందంగా చిత్రాన్ని చూపించదు. ఒక వికృతం అవకరం కనిపిస్తూనే వుంటుంది పగిలిన అద్దంలాగా డిస్టార్టెడ్ విజన్ అన్నమాట. మనం వెనక్కిగతంలోకి వెళ్ళి గుర్తుకు తెచ్చుకోటానికి ప్రయత్నిస్తాము. ఈగతం వ్యక్తిగతమైనది కావచ్చును దేశచరిత్ర కి సంబంధించినది కావచ్చును. అన్నీ గుర్తుకురావు. మర్చిపోయిన గతం ఒక బాధని కలిగిస్తుంది. దీన్ని తిరిగి సృజించే ప్రయత్నంలో కొన్ని లేని విషయాలని అతుకుపెట్టినట్టు జోడిస్తాము. అందుకే ఇవి ఊహలోకానికి చెందినవే, అసలు ఇందులో ఎక్కడో మరుగున పడిపోతుంది. ఈ విధంగా అనేక రకాలైన భారతీయతలు ప్రతి ఒక్కరిలోను దాగిఉంటాయి. తానెవర్ని అనే ప్రశ్న భారతీయులకి క్లిష్టతరమైన గుర్తింపునిస్తుంది. ఇది వారి రచనలలో కనపడే జీవకర్ర. దేశంలో వున్నబహుభాషా సంస్కృ తీ, మత వైవిధ్యాలలో ఏకత్వాన్ని ఒకేభారతీయతని వెతుక్కునే దేశం ప్రపంచంలో మనదేశ మొక్కటే నని చెప్పవచ్చును. ఇదే భారతీయాంగ్లరచయితల ప్రత్యేకతకి కారణం. ఈ నేపధ్యంలో తెలుగు రచయితల/త్రుల రచనలని అందులో ప్రవాసాంధ్రులు రాసిన వాటిని పరిశీలించు దాము. ప్రవాసాంధ్రులు భారతదేశంలో వివిధరాష్ట్రాలలో నివసించేవారున్నారు. దేశాన్ని వదిలి విదేశాలలో వుంటున్న వారున్నారు. దేశంలోనే వున్నవాళ్ళ అనుభవాలు విదేశాంధ్రుల అనుభవాలు వేరువేరుగా వుంటాయి. ఈ రెండు తరగతుల వాళ్ళని ఒకేమూసలో కొలిచి విశ్లేషించలేము. అయితే ఏభయిలలో,అరవైల్లో, డెబ్బయిలలో వేరే రాష్ట్రాలకి వెళ్ళిన మహిళారచయితలందరు గృహిణులుగా వెళ్ళినవారే అని చెప్పవచ్చును. దక్షిణాదిలోనే వేరే రాష్ట్రాలకి వెళ్ళిన వాళ్ళు అంటే అప్పటీ మద్రాసు, బెంగుళూరు లాంటి పట్టణాలకి వెళ్ళిన వాళ్ళకి సాంస్కృతికంగా అంత తేడా వుండకపోవచ్చును. అందరూ దాదాపు ఒకే మతానికి చెందిన వారవటంతో ఆ వైవిధ్యంగూడా తక్కువేనని చెప్పవచ్చును.

అమెరికా రచయిత్రులగురించి నాకుతెలిసినది చెప్పేముందు ఇప్పటిదాకా చెప్పుకున్న రచయిత్రుల వస్తువుగురించి చెప్పుకుందాం. కేవలం రాష్టాంతరాలలో వుండడం వలన ప్రవాసాంధ్రులా, వీరి రచనలలో ప్రవాస ప్రవృత్తి అంతర్గతంగా వున్నదా అని పరిశీలించటం ముఖ్యం. నేను అర్థం చేసుకున్నంత మట్టుకు వీరి రచనలు చదివితే ఆంధ్ర గడ్డతో సమ్మిళితమై పదహారణాల ఆంధ్ర సంస్కృతీ వాసనలతో పరిమళిస్తూవుంటాయి. మాలతి చందూర్ 1930 లో జన్మించి ఏబయలలో మద్రసునగరానికి చేరుకున్న వీరు

ఇప్పటికీ అక్కడినంచే అవిరామంగా రచనలు చేస్తున్నారు. వీరి రచనలలో మంచి వస్తు వైవిధ్యం కనిపిస్తుంది. ఆమె రచించిన శతాబ్ది సూర్యుడు,భూమిపుత్రి, గౌతమీపుత్రి, మన సులో మనసు, హృదయనేత్రి లాంటి నవలలెన్నో మంచి చది వించే శక్తినిగలిగి కేవలం స్త్రీ సమస్యల పైనే కేంద్రీకరించకుండా స్త్రీ పాత్రలు ముఖ్యమైన కేంద్రబిందువులుగా రాసినవవి. ఈ సెమినార్ కోసం మళ్ళీ కొన్ని పుస్తకాలు చదివినప్పుడు ఆ రోజుల్లో ఎంత ఆనందించామో అంతే ఆనందం ఇప్పుడుకూడ కలిగింది. ఈమె నవలలేకాక ప్రమదావనం ప్రశ్న జవాబు లాంటి శీర్షికలు పత్రికలలో నిర్వహించటం వలన ఒక క్రమ పద్ధతిలో ప్రజల దృష్టిలో వున్నారు. ఈ రకంగా చూస్తే ఈమెని కేవలం గృహిణి అని అనలేము కూడా! రచనని ఒక ప్రవృత్తి గా,కాక ఒక వృత్తిగా కూడా శ్రద్ధతో నిర్వహించ గలిగిప్రజాభావంతురాలు శ్రీమతి మాలతీ చందూర్. నవలలు కథలు విమర్శనాత్మక రచనలు చెప్పుకోదగిన ఆంగ్లనవలల్ని తెలుగు పాఠకులకి పరిచయం చెయ్యటం వీరి రచనా వ్యాసంగంలో భాగాలు. వీరి నాయికలుకూడా చదువుకుని జీవితాన్ని తమదైన పంథాలో నడుపుకోగలిగిన సామర్థ్య మున్నవాళ్ళు. అయితే భూమిపుత్రి అనే అకాడమీ అవార్డ్ వచ్చిన నవలలో దుర్గ అనే అమాయికపు పడుచు పల్లెటూరులో పుట్టి, పెంచి పెద్దచేసిన పెద్దనాన్న పెద్దమ్మల ధాష్టికం భరించలేక తను కోరుకున్న బావ ని పెళ్ళిచేసుకోవడానికి పట్నవాసం పారిపోయి వచ్చేసి అక్కడ తన మంచితనంతో అమాయకత్వంతో నలుగుర్నీ ఆకట్టుకునీ తను బాగుపడి తనని చేసుకున్న బావ వున్నతికి కారకు రాలవుతుంది. అల్లాగే *గౌతమీపుత్రి* అనే నవలలో అచ్చా యమ్మ అనే దళిత స్రీని తన స్నేహంతో పైకి తీసుకురావలని తపన పడిన ఒక ఉన్నతి జాతి స్త్రీ గురించి. ఎంత ప్రయత్నించీ ఆమెలోను న్యూనతా భావాన్ని తొలగించలేకపోతుంది. అల్లా అని అందరూ దళిత జాతి స్త్రిలు అల్లాగే వున్నారని అనుకోవడానికి అవకాశంలేదని చెపుతూ అదే జాతికి చెందిన మరో స్త్రీ ఎల్లా అంచెలంచెలుగా పైకెదగగలిగిందో చెపుతారు. మనసులో మనసు అనే నవలలో ఒక అహంభావి అయి స్త్రీ మూర్తి ఎల్లా తన కుటుంబంలో మూడు తరాల మగవాళ్ళని ఆడించి వాళ్ళ జీవితాలతో ఆడుకుంటుందో చెపుతారు.తన కుటుంబంలో చివరికి తను తన కోసం ఎన్నుకున్న ఒక సాధారణ కుటుంబపు అరుణ ఎదురుతిరిగి ఎల్లా ఆమెని తన జీవితాన్ని నిర్దేశించకుండా అదుపుచేయగలిగిందో, దీనిలో కొరకరాని కొయ్యలాంటి మరో మనవడు ఎలా అరుణ కి అండగా నిలబడి చివరికి ఆమె జీవన సహచరుడవుతాడో వాళ్ళెదుర్కొన్న ఒడుదుడుకులన్నిటితో హృద్యంగా చిత్రీకరించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నయినా ఉన్నా యి వీరి రచనలు. హృదయనేత్రికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ వచ్చిన విషయం మనందరికీ తెలుసు.

మద్రాసు గురించి మాట్లాడుకుంటే తప్పక చెప్పుకోవలసిన మరోరచయిత్రి ఆనాడు మనకున్న అతి తక్కువ హాస్యరచయిత్రులలో ఒకరైన శ్రీమతి భానుమతి. ఈమె గృహిణిగా ఎంత చక్కగా సంసారాన్ని నిర్వహించుకు వచ్చారో అంతే శ్రద్ధగా తన బహుముఖ ప్రజాపాటవాలని ప్రదర్శించుకోగలిగారు, అభినేత్రిగా, గాయనిగా, సినీ దర్శకురాలిగా అన్నిటినీ మించి రచయిత్రిగా. వీరి అత్తగారి కథలు గురించి ఆరోజులలో వినని వారులేరంటే అతిశయోక్తికాదు. ఈరోజుల్లో కూడా అత్తగారిని కేంద్రంగా చేసుకుని హాస్యకథలు రాస్తున్న సోమరాజు సుసీల గారికి మరీమె స్ఫూర్తి అనలేముగాని చదివినప్పుడు భానుమతీ రామక్రిష్ణగారు తప్పక గుర్తుకొస్తారు.మద్రాసునుంచే విరివిగా రాసిన మరో ఇద్దరు రచయిత్రులు రామలక్ష్మి ఆరుద్ర గారు, సినీనటులు చంద్రమోహన్ గారి సతీమణి జలంధరగారు .

(తరువాయి వచ్చే సంచికలో)

SIDDHENDRA
KUCHIPUDI ART ACADEMY

Artistic Director and Founder:

Guru Swathi Gundapuneedi

Locations:

- Edison, NJ
- Balaji Temple, Bridgewater, NJ
- Sri Guruvayurappan Temple, Morganville, NJ
- Kendell Park, NJ

**Contact Details:**

**Email: Kuchipudi_usa@yahoo.com**

**Phone: (732) 429 2948**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Vasant Naidu Tanna**
**287 Pinelli Drive**
**Piscataway, NJ 08854**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**
*************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time